హైదరాబాద్ వార్త

# నువ్వా నేనా.. ప్రచార హోరు

**ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న పార్టీలు**

**గెలుపుకోసం తీవ్రంగా శ్రమిస్తున్న అభ్యర్థులు**

**మారుతున్న రాజకీయ సమీకరణాలు**

**వ్యూహాలకు పదును పెడుతున్న ప్రధాన పార్టీలు**



**వ్యూహాలు.. ప్రతివ్యూహాలు..**

ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా వ్యూహ ప్రతివ్యూహాలకు పదును పెడుతున్నారు. ప్రచారానికి మిగిలిన సమయాన్ని వృథాచేయకుండా ప్రజల్లోకి వెళ్తున్నారు. అలాగే గెలుపోటములను ప్రభావితం చేయగలిగిన నాయకులు, కార్యకర్తలతో టచ్‌లో ఉంటూ దిశానిర్దేశం చేస్తున్నారు. ఇతర పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులుల బలాబలాలపై ఆరా తీస్తూ పోల్ మేనేజ్‌మెంట్‌పై జోరుగా మంతనాలు సాగిస్తున్నారు. అభ్యర్థులు ప్రధానంగా ఎన్నికల మంత్రాంగంపై దృష్టిసారించారు. పోలింగ్ తేదీ సమీపిస్తున్న కొద్ది ఏ పోలింగ్ స్టేషన్‌లో ఎన్ని ఓట్లు ఉంటాయి. అక్కడ ఏజెంట్లుగా ఎవరిని నియమించాలనే అంశంపై ఆరా తీస్తున్నారు. ఎప్పటికప్పుడు ప్రధాన అనుచరులతో క్షేత్రస్థాయిలో పరిస్థితులను బేరీజు వేస్తూ అందుకు అనుగుణంగా నిర్ణయాలను తీసుకుంటున్నారు. ఓటర్లను ప్రభావితం చేయగలిగే నాయకులకే బాధ్యతలు అప్పగిస్తూ రోజూ పరిస్థితిపై ఆరా తీస్తున్నారు. తాము గెలిస్తే చేసే పనులను ఆయా నాయకులకు వివరించి ఓటర్లకు చేరవేసేలా దిశానిర్దేశం చేస్తున్నారు.

హైదరాబాద్ ఏప్రిల్ 30 ప్రభాతవార్త : ప్రధాన పార్టీల అభ్యర్థులు ఓట్ల వేటలో నిమగ్నమయ్యారు. ప్రచారం ఊపం దుకోవడంతో గెలుపు గుర్రమెక్కేం దుకు రాజకీయ క్రీడకు తెరలేపారు. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తుం డటంతో అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నా రు. ఎన్నికలను అన్ని పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. గ్రేటర్ పరిధి లోని సికింద్రాబాద్, హైదరాబాద్, మల్కాజ్‌గిరి, చేవెళ్ల స్థానాలను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా పార్టీలు ముమ్మరంగా ప్రయత్నిస్తున్నాయి. కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, పాత బస్తీలో ఎంఐ ఎంలు పోటాపోటీగా ఎన్నికల ప్రచారం చేస్తున్నా యి. మే 13 ఎన్నికల తేదీల దగ్గర పడుతుండటం తో నగరం లో పలు పార్టీలకు చెందిన అసెంబ్లీ అభ్యర్థులు తమ నియోజకవర్గంలోని నాయకులను కలుపుకుని ప్రచారం చేస్తున్నారు. ప్రధాన పార్టీలతో పాటు పాతబస్తీలో ఎంఐఎం అభ్యర్థులు ప్రచారం హోరెత్తిస్తున్నారు. అన్ని పార్టీలు ప్రచారరథాలను ఏర్పాటు చేసుకొని కాలనీల్లో ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నాయి. ఏ బస్తీలో చూసినా, పలు పార్టీలకు చెందిన కరపత్రాలు, వాల్‌పోస్టర్లతో నిండిపోయాయి. ఏ పరిస్థితిల్లోనైనా విజయం సాధించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇంటింటి ప్రచారంతో పాటు, కుల సంఘాలతో మహిళ, కాలనీ, సంక్షేమ సంఘాల అభ్యర్థు ల సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రజలకు హామీల మీద హామీలను కురిపిస్తున్నారు. దీంతో పలు పార్టీల మధ్య ప్రచారం హోరాహోరీగా కొనసాగుతోంది. పోలింగ్ సమీపిస్తుండటంతో అభ్యర్థుల్లో పోరు రసవత్తరంగా మారుతోంది. దీంతో బస్తీల్లో ప్రచార హోరు రణరంగాన్ని తలపిస్తోంది.

**బలం.. బలహీనతలపై ఆరా..**

ఈ ఎన్నికల్లో గెలుపు కోసం అభ్యర్థులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ప్రజల్లో విస్తృతంగా పర్యటిస్తున్న అభ్యర్థులు తమ గెలుపునకు కలిసొచ్చే ఏ అంశాన్నీ విడిచిపెట్టకుండా సమీక్షిస్తున్నారు. ప్రచారానికి పది రోజుల సమ యమే ఉండడంతో అనుచరులతో నిత్యం వ్యూహ, ప్రతివ్యూహాలపై చర్చిస్తున్నారు. ఏ బస్తీ, ఏ కాలనీ, ఏ మున్సిపల్ డివిజన్‌లో ఎక్కువ ఓట్లు వస్తాయి. ఎక్కడ తక్కువగా పోల్ అవుతాయనే లెక్కలు వేసుకుంటున్నారు. బలం తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఓట్లను కొల్లగొట్టేందుకు ఏ నాయకుడిని తమ వైపు తిప్పుకోవాలి, అక్కడ ప్రచారం ఎలా చేయాలనే అంశంపై చర్చిస్తూ ప్రత్యర్థి పార్టీ అభ్యర్థి బలం, బలహీనతలపై కూడా దృష్టి సారిస్తున్నారు. దాదాపు అన్ని నియోజవర్గాల్లో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి మధ్యే పోటీ ఉన్నట్లు తెలు స్తుం డగా, పాతబస్తీలో మాత్రం ఎంఐఎం–కాంగ్రెస్–బిజెపి మధ్యే పోటీ కనిపిస్తోంది. అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా హోరాహోరీగా పోరాడుతున్నారు.

## గ్రేటర్‌లో అమ్మాయిలదే హావా

**పదోతరగతి ఫలితాల్లో సత్తాచాటిన బాలికలు**

**హైదరాబాద్ - 30, మేడ్చల్ మల్కాజ్‌గిరి 27, రంగారెడ్డికి 24వ స్థానం**

**ప్రభుత్వ పాఠశాలల్లో తగ్గిన ఉత్తీర్ణత శాతం**

హైదరాబాద్, ఏప్రిల్ 30,ప్రభాతవార్త: పదో తరగతి ఫలితాల్లో అమ్మాయిలు సత్తాచాటారు. గతసంవత్సరం మాదిరిగానే ఉత్తమ ఫలితాలు సాధించి తమ హావా కొనసాగించారు. ప్రభుత్వపాఠశాలలకు చెందిన పలువురు విద్యార్థులు ప్రైవేట్ విద్యార్థులతో పోటీ పడి 10/10 జిపిఏ సాధించి విజయకేతనం ఎగురవే శారు. పదో తరగతి పరీక్షల్లో భాగంగా హైదరాబాద్ జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల నుంచి ఈఏడాది 73,202మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా.. రంగారెడ్డి జిల్లాలో 50.811 మంది, మేడ్చల్ జిల్లాలో 46,736 మంది పరీక్ష రాశారు. అయితే మంగళవారం విడుదల చేసిన ఫలితాల్లో బాలుర కంటే బాలికలే అత్యధికశాతం ఉత్తీర్ణత సాధించారు. హైదరాబాద్ జిల్లాలో పరీక్ష రాసిన మొత్తం విద్యార్థుల్లో బాలురు 83.41శాతం పాస్‌కాగా.. అమ్మాయిలు 89.90శాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే రంగారెడ్డిలో బాలురు 88.99 శాతం,బాలికలు 93.32శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. అలాగే మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో 87.35శాతం బాలురు పాస్‌కాగా..బాలికలు 92.03శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. అయితే గ్రేటర్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత బాగా తగ్గిపోయింది. హైదరాబాద్ జిల్లా పరిధిలో నలుగురు,



రాజ్‌భవన్ హైస్కూల్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మిఠాయి తినిపిస్తున్న ఉపాధ్యాయులు

మేడ్చల్ మల్కాజ్‌గిరిలో ముగ్గురు, రంగారెడ్డి జిల్లాలో 10మంది విద్యార్థులు పదికి పది సాధించగలిగారు.

**మూడు జిల్లాలు వెకబాటే..** గ్రేటర్ పరిధిలో మొత్తం 1,70,749మంది విద్యార్థులు హాజరుకాగా అందులో 1,51,635మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మొత్తం మీద 89.12శాతం ఉత్తీర్ణత లభించింది. గతేడాది కంటే ఫలితాలు కొంతమెరుగు పడినప్పటికీ ఎప్పటిమాదిగిగానే ఈసారి కూడా వెనకబాటు తనాన్ని ప్రదర్శించింది. రాష్ట్రస్థాయిలో హైదరాబాద్ జిల్లా 30వ స్థానం, మేడ్చల్ మల్కాజ్‌గిరి, 27వ స్థానం, రంగారెడ్డి జిల్లా 24వ స్థానానికి పడిపోయాయి. గతేడాదితో పోల్చితే మరింత దిగజారినట్లు కనిపిస్తుంది.

## ఓయూలో విద్యుత్ అంతరాయం రగడ



మాట్లాడుతున్న విద్యార్థులు

తార్నాక, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : ఉస్మానియా యూనివర్సిటీ చీఫ్ వార్డెన్ ఇచ్చిన పవర్ కట్ నోటీసు రాష్ట్రాన్ని షేక్ చేస్తుంది. వార్డెన్ నోటీసుపై ప్రతిపక్షాలు మండిపడుతుండగా కాంగ్రెస్ అనుకూల వర్గాలు దీనిని ఇంత రాద్ధాంతం చేయాలా అని ప్రశ్నిస్తున్నారు. మరో వైపు ఈ నోటీసును సరిదిద్దుకునే పనిలో ఓ.యూ, ప్రభుత్వం పడింది. కాంగ్రెస్ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు ఓ.యూలో మంగళవారం వేర్వేరుగా విలేకరుల సమావేశాలు పెట్టి మాట్లాడారు. ఈ విషయంపై ప్రభుత్వం కూడా స్పందించి వెంటనే వివరణ కోరుతూ వార్డెన్‌కు నోటీసులు ఇచ్చింది. ఓ.యూ అధికారులు కూడా షోకాజ్ నోటీసులు అందజేశారు. ఒయూలో నీటి ఎద్దడి ఎదురవుతోంది... కరెంటు కోతలున్నాయి. దయజేసి హాస్టల్స్ ఖాళీ చేయండి అని పేర్కొంటూ చీఫ్ వార్డెన్ ఇచ్చిన నోటీసుపై ఉన్నతాధికారులకు తలనొప్పిగా మారింది. నోటీసు ఇచ్చేముందు ఓ.యూ ఉన్నతాధికారులు ఎందుకు చెక్ చేసుకోలేదని మరికొందరు మండిపడుతున్నారు. ఈ విషయంపై రెండు రోజులుగా ఓ.యూలో ఆందోళనలు చేస్తున్నారు. కాంగ్రెస్ అనుకూల వర్గాలు, బీఆర్ఎస్ అనుకూల వర్గాల స్టూడెంట్స్ యూనియన్లు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకున్నారు. తాము కాంపిటీటీవ్ ఎగ్జామ్స్‌కు ప్రిపేర్ అవుతున్నాము తమకు విద్యుత్ అంతరాయం కలుగకుండా చూడాలని డిమాండ్ చేశాయి. దీంతో దిగి వచ్చిన ప్రభుత్వం విద్యార్థులు ఎక్క డికి వెళ్లాల్సి న పని లేదని ఓ.యూలోనే చదువుకోవచ్చని ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. అసలు ఈ విషయం ఇంత ఇష్యూ కావడానికి మాజీ సీఎం కేసీఆర్ ఓ.యూలో విద్యుత్, నీటి కొరతపై షోషల్ మీడియా వేదికగా ట్విట్టర్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దీనిపై ప్రభుత్వం స్పందించింది.

## పకడ్బందీగా ఎన్నికల ఏర్పాట్లు: కలెక్టర్

**1944 పోలింగ్ స్టేషన్లు.. 807 లొకేషన్లు**

**అన్ని పోలింగ్ కేంద్రాలలో సిసి కెమెరాలు**

**ప్రతిసెంటర్‌లో త్రాగునీరు, షామియానాల ఏర్పాటు**

**హైదరాబాద్ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి**



హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త: హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఎన్నికలు సాఫీగా ప్రశాంతంగా జరిగేలా పకడ్బందీ ఏర్పాటు చేస్తున్నట్లు హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు ప్రశాతంగా, సాఫీగా పారదర్శకంగా జరిగేందుకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో 22లక్షల 17వేల 094 మంది ఓటర్లు ఉన్నారని ఇందులో 11,25,310 మంది పురుషులు, 10,91,587 మంది మహిళలు, 107 మంది ట్రాన్స్‌జెండర్లు ఉనానరని తెలిపారు. హైదరాబాద్ పార్లమెంట్‌లో 57 మంది నామినేషన్స్ వేయగా స్క్రూటినీలో 19మంది రిజెక్ట్ చేయడం జరిగిందని.. 8మంది విత్‌డ్రా చేసుకోగా ఎన్నికల బరిలో 30మంది ఉన్నారని వారికి భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ప్రకారం సింబల్ కేటాయించడం జరిగిందని తెలిపారు. హైదరాబాద్ నియోజకవర్గంలో 1944 పోలింగ్ కేంద్రాలు 807 పోలింగ్ లొకేషన్స్ ఉన్నాయని తెలిపారు. 85 సంవత్సరాలు పైబడిన ఓటర్ల కోసం హోమ్ ఓటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని హోమ్ ఓటింగ్ మే 3,4 తేదీల్లో నిర్వహించడం జరుగుతుందని ఓటర్లు ఇంటిలో అందుబాటులో ఉండాలన్నారు. పోస్టల్ బ్యాలెట్, ఈవి ఎం బ్యాలెట్ పేపర్స్ ప్రింటింగ్ అవుతున్నాయని తెలిపారు. ఎఎస్‌టి, వీఎస్‌టి, వివిటి టీమ్స్ ఏర్పాటు చేయ దం జరిగిదని, ఎంసిసి,ఎస్ఎస్‌టి ఏప్రిల్ 18నుం చి పనిచేస్తున్నాయని తెలిపారు. 7అసెంబ్లీ సెగ్మెంట్‌ల కోసం 203మంది సెక్టోరల్ ఆఫీసర్స్‌ను నియమించడం జరిగిందని అన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావవేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి, ఈడిస్ట్రిక్ట్ మేనేజర్ రజిత, ఎలక్షన్ తహసీల్దార్ జహురోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

### తన్మయుల్ని చేసిన గాయత్రి నాట్యవిన్యాసం



నాంపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : గాయత్రి స్కూల్ ఆఫ్ డాన్స్ ఆధ్వర్యంలో బషీర్‌బాగ్‌లోని భార తీయ విద్యాభవన్‌లో ప్రముఖ నాట్య గురువు జ్యోతి శేఖర్ శిష్యురాలు గాయత్రి అష్టపది శీర్షికన కూచిపూడి రంగ ప్రవేశ నాట్య విన్యాసాలు హాజరైన అశేష ప్రేక్షకులను తన్మయుల్ని చేసింది. గాయత్రి ముం దుగా ప్రణమా మ్యహం ప్రార్థనాంశంతో కూచిపూడి రంగప్రవేశాన్ని ఆరంభించి సిద్ధేంద్రయోగి విరచిత భామాకలాపంలో కృష్ణుడికి సత్యభామ లేఖ ద్వారా తన ప్రేమను తెలిపే దృశ్యాన్ని మనోహరంగా నర్తించింది. అమ్మా ఆనంద మయి వర్ణం, అహల్యాశాప విమోచనం అంశాలతోపాటు క్షేత్రయ్య రచించిన ఎంతచక్కనివాడే జావళీతో కనువిందు చేసింది.

### వికసిత విద్యాకుసుమం వైష్ణవి

**పదవ తరగతిలో టాపర్‌గా నిలిచిన జర్నలిస్టు కుమార్తెకు అభినందనల వెల్లువ**



పదవతరగతిలో టాపర్‌గా నిలిచిన వైష్ణవి (ఫైల్‌ఫోటో)

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : పేద కుటుంబం లో పుట్టినప్పటికీ, చెదరని ఆత్మవిశ్వాసం, దృఢసంకల్పం ఆ చిన్నారిని పదో తరగతిలో టాపర్‌గా నిలబెట్టింది. కలలు కనడం సహజం, ప్రతిఫలాలు పొందటం విజేతల రహస్యం, ఆశయాల సాధనకు కృషిచేయటం కర్తవ్యమైతే.. సక్రమ ఆలోచనలు, ప్రణాళికలే విజయాలను అందిస్తాయని ఆ చిన్నారి వైష్ణవి రూపించింది. ఓ సామాన్య జర్నలిస్టు కుమార్తెగా అరకొర వసతులున్నా.. ఏ మాత్రం ఆత్మవిశ్వాసం కోల్పోకుండా వాటిని సద్వినియోగం చేసుకుంటూ సంకల్ప బలంతో చిన్నారి వైష్ణవి పదవ తరగతి పరీక్షలల్లో 9.8 జీపీఏ సాధించి చదువులమ్మ ఒడిలో విద్యాకుసుమంగా విరబూసింది. శేరిలింగంపల్లి నియోజక వర్గం పరిధి లోని పాపిరెడ్డినగర్‌కాలనీలో నివాసముంటున్న సీనియర్ పాత్రికేయులు మిగతా సిటీ 3వ పేజీలో

## నేడు మేడే

**కార్మికుల హక్కులను కాలరాస్తున్న యాజమాన్యాలు**

**కనీస వేతలనాలు అమలు చేయని ప్రభుత్వాలు**

**మేడే వేడుకలకు కార్మికులు, కర్షకులు,శ్రామికులు సన్నద్ధం**

హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త: పొట్టకూటి కోసం పలుగు పారలెత్తి చెమటను చిందించిన శ్రమ జీవులకు పండుగ.. దోపిడీ దారుల దురాగతాలకు వ్యతిరేకం గా శ్రామికులు పిడి కిలి ఎత్తిన మేడే. హక్కుల కోసం పోరా టాన్ని మరింత శక్తివంత చేసేందుకు కార్మిక వర్గం నిన దించే ఈరోజునే. పోరుబాటలో అసు వులు బాసిన అమరవీరు లకు జోహార్లు అర్పించి,



వసంతపు నివాళులు అర్పించి, ప్రపంచ కార్మికులు సమిష్టిత త్వంతో పోరాడి హక్కులు సాధిం చుకున్న మేడేను ఘనంగా నిర్వహించేదుకు కార్మిక సంగాలు ఏర్పాటు చేస్తున్నాయి. ఎనిమిది గంటలే పనిచే యించుకోవాలని అమెరికాలోని చికాగో నగరంలో 1886 మే1న జరిగిన కార్మిక వర్గ ప్రదర్శనపై యూజమాన్యాల ప్రోత్భలంతో ప్రభుత్వం పోలీసులతో కాల్పులు జరిపించింది. ఆపోరాటంలో ఎంతో మంది కార్మికులు ప్రాణాలు విడిచారు. ఆప్రాంతమంతా రక్తసిక్తమైంది. ఆరక్తంలో తడిచిన గుడ్డనే ఎర్రజెండాగా కార్మికులు ఎగురవేసారు. ఇది కార్మికులకు అండగా నిలిచి నిటి నుంచి నేటి వరకు పోరాడుతోంది. అప్పటినుంచి ప్రతిఏడాది మే ఒకటిన మేడే దినోత్సవాన్ని కార్మిక లోకం నిర్వహిస్తోంది. రాజ్యాంగం, కార్మికులకు ఎన్నోచట్టాలు కల్పించినప్పటికీ వాటిని అమలు చేయడంలో పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. కార్మికులు తమ హక్కుల కోసం పోరాడితే నిర్భందాన్ని ప్రయోగిస్తున్నారు.

**మొదటి మేడే జరిగిన తీరు..** కార్మికవర్గ కార్యక్రమాలు బాగాపెరిగాయి. వారిచైతన్యం పెరిగింది. ఐరోపా దేశాల్లో పెద్దసంఖ్యలో సమ్మె పోరాటాలు సాగాయి. ఎన్నికలు, పార్లమెంటరీ రంగాల్లో కార్మిక వర్గం ఎన్నోవిజయాలను సాధించింది. ప్యారిస్ మహాసభ ఇచ్చిన పిలుపుతో ఐరోపా అమెరికాలో ఎన్నడూ లేని ఉత్సాహం దారి తీసింది. 1890 మేడే నాడు ఐరోపా అంతటా పారిశ్రామిక నగరాల్లో లక్షలాది మంది కార్మికులతో వీధులు నిండిపోయాయి. జర్మనీ,డెన్మార్క్,ఫ్రాన్‌లోని అనేక నగరాలలో కార్మికులు ఫ్యాక్టరీల్లో సమ్మె చేసి అంతర్జాతీయ కార్మిక దినోత్సవం ప్రకటించారు. అనేక నగరాల్లో సామూహిక ప్రదర్శనలు సాగాయి. చిన్నదేశాలైన మియన్నాంలో లక్షమంది, బుడాఫెస్ట్‌లో 66వేల మంది, మార్సెల్స్‌లో 50వేలమంది, ప్రాగ్‌లో 30వేల మంది.స్టాక్‌హోం,చికాగో నగరాల్లో పెద్దఎత్తున కార్మికులు పాల్గొన్నారు. స్పెయిన్ బ్రిటన్‌లలో మే4వ తేదీన అంతర్జాతీయ సౌహార్ధతను ప్రదర్శించారు. బార్సెలోనాలో లక్షమంది ప్రదర్శన సాగింది. జర్మనీలో మే4న జరిగిన ప్రదర్శనలో ఏంగెల్స్ పాల్గొన్నారు. అయితే మే1వ తేదీన మొదటి మేడే సందర్భంగా ఇటలీలో పోలీసుల తో ఘర్షన జరిగింది. ఆతర్వాత సంవ్సరఆలలో ఫ్రాన్స్, ఇటలీ, స్పెయిన్ దేశాల లో ఘర్షణలు సాగాయి. ఉత్తర ఫ్రెంచి నగరమైన ఫోర్మిస్‌లో శాంతియుతంగా సాగే మేడే ప్రదర్శనలపై రైఫిల్ కాల్పులు జరిగాయి. 60మంది స్త్రీపురుషులు అక్కడికక్కడే మరణించారు.

### వంట రుచిగా లేదని భార్యని చంపిన భర్త





మృతి చెందిన రవీనా దుర్వి, (రౌండప్‌లో) నిందితుడు నవీన్ దుర్వి

కొంపల్లి, ఏప్రిల్ 30, ప్రభాత వార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది. బాచుపల్లి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ జె.ఉపేందర్ రావు తెలిపిన వివరాల ప్రకారం ఉత్తర ప్రదేశ్ బాలాఘాట్‌కు చెందిన రవీనా దుర్వి (28) నవీన్ దుర్విలు భార్యభర్తలు. వీరికి 11 సంవత్సరాల క్రితం పెళ్లయ్యింది. వీరికి ముగ్గురు పిల్లలు. అనురాధ దుర్వి 5వ తరగతి, అన్సు దుర్వి (5) వీరిద్దరు ఉత్తరప్రదేశ్‌లోని వాళ్ళ బంధువుల దగ్గర ఉంటున్నారు. అరుణవ్ దుర్వి సంవత్సరం బాబుతో కలిసి బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రగతి నగర్, ప్రగతి కన్‌స్ట్రక్షన్‌లో లేబర్‌గా పని చేస్తున్నారు. సోమవారం రాత్రి భార్య భర్తల మధ్య వంట విషయంలో గొడవ జరిగింది. భార్య రుచిగా వంట చేయలేదనే కారణంతో భర్త ఇటుకరాయితో తలపై బలంగా కొట్టాడు. దీంతో ఆమె తీవ్ర గాయాలకు గురై అక్కడే చనిపోయింది. సమాచారం అందుకున్న బాచుపల్లి పోలీసులు రవీనా దుర్వి మృతదేహాన్ని సోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి, నిందితుడు నవీన్ దుర్విని అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బలవన్మరణాలెందుకు?

**భవిష్యత్తును మోసే వాళ్లు మీరు..**

**విద్యార్థుల ఆత్మహత్యలకు నివారణ ‘ కెరీర్ గైడెన్స్’**

గతంలో సాఫ్ట్‌వేర్ లోపాల వల్ల తారుమారైన ఇంటర్ ఫలితాల దుష్పరిణామాన్ని తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్క విద్యార్థీ కూడా మరచిపోలేరు. ఆ సమయంలో ఆత్మహత్య చేసుకున్న తెలివైన విద్యార్థులని, వారు కష్టపడి చదివిన చదువు గురించి తెలియక అవహేళన చేసిన వారు కూడా లేకపోలేదు. అనర్థాలకు దారి తీసే ఇటువంటి ఆలోచనలు చేయకుండా వారికి భుజం తట్టి ప్రోత్సహించే గురువులు కరువైన పరిస్థితి చాలా వరకూ నెలకొంది.

**పరీక్షల్లో ఫెయిలయినందుకు ఆత్మహత్యలు**

**మార్కులు మనిషి మేధస్సుకి కొలమానం కాదంటున్న పోలీసులు**

**అల్పమైన కారణంతో జీవితాలకు ముగింపు పలుకుతున్నారు: వైద్యులు**



**మరణ వలయంలో విద్యార్థులు**

హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త: కెరీర్ గైడెన్స్ ఒక్కటే విద్యార్థుల ఆత్మహత్యలు నివారణకి మార్గమని మానసిక వైద్య నిపుణులు అంటున్నారు. తాజాగా పదవ తరగతి ఫలితాలు విడుదలవ్వడంతో నగరంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రులకు చెందిన మానసిక వైద్యులు స్పందించారు. రాష్ట్ర వ్యాప్తంగా 91 శాతం ఉత్తీర్ణత సాధించడంతో మిగిలిన 9 శాతం విద్యార్థుల్లో ఆత్మహత్యకు పాల్పడే అవకాశం ఉండడంతో విద్యార్థులకు సరైన అవగాహనా సదస్సు, భవిష్యత్ ప్రణాళికకు సంబంధించిన కెరీర్ గైడెన్స్‌కోసం ప్రచార కార్యక్రమాలు చేపట్టే అవశ్యకత ఎంతైనా ఉందని వారన్నారు. ఇటీవలె ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదలవ్వడంతో గత వారం నగరంలోని ఏడుగురు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడిన విషయాన్ని గుర్తు చేశారు. విద్యార్థుల భవిష్యత్ కోసం గురువులూ, తల్లిదండ్రులూ వాళ్ళ సామర్థ్యానికీ, ఔత్సుకతకూ సంబంధించిన పలు రంగాలకు చెందిన సమాచారాన్ని తెలియజేయాల్సి ఉందన్నారు. ఆత్మహత్య చేసుకోవడం వల్ల జీవితంలో తాము సాధించాల్సిన విలువైన ఘట్టాలను నష్టపోతామని అవగాహన కల్పించడం ఎంతో ముఖ్యమని తద్వారా జరిగే అనర్థాలను అరికట్టవచ్చని వైద్యులు తెలిపారు. టెంత్ క్లాస్, ఇంటర్‌మీడియట్ మొదలుకొని పోటీ పరీక్షలు రాసే విద్యార్థులు తాము అనుకున్న ఫలితం రాకపోవడంతో పరువు పోయిందని తలచి ఆత్మహత్యలకు పాల్పడుతున్న దుర్భర స్థితి సంవత్సరాల తరబడి కొనసాగుతూనే ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో టెక్నాలజీ ఎంత అభివృద్ధి చెందినా పబ్లిక్ పరీక్షల్లోనో, పోటీ పరీక్షల్లోనో ఉత్తీర్ణత సాధించకపోతే ప్రాణాలు తీసుకునేంత హీనమైన స్థాయిలో యువత ఆలోచనా సరళి ఉందనీ, వారిని ఒత్తిడికి గురి చేసే ప్రతీ విషయమూ, వ్యక్తీ కూడా దీనంతటికీ మూల కారణమని తెలిపారు. విద్యార్థులు చదువులోని ఒత్తిడీ, కుటుంబంలో పరువూ వంటి వ్యక్తిగత కారణాల వల్ల తాము ఏం చదువుతున్నాం, ఎందుకు చదువుతున్నామనేది ఆలోచించకోవట్లేదన్నారు. కేవలం సమాజం కోసం అందరూ చదివే చదువుని తమకు అర్థం కాకపోయినా గానీ పరువు సమస్యగా భావించి చదువుతూ ఒక మూస ధోరణిలో కొట్టుకుపోతున్నారని, వీరికి సరైన అవగాహనా సదస్సును గురువులు కల్పించాలని అభిప్రాయపడ్డారు. తాము ఇచ్చే కౌన్సిలింగ్‌లో భాగంగా విద్యార్థులకు నాలుగు రకాల పరిస్థితులు తప్పవని విపులీకరించారు. వాటిల్లో ఫెయిలయ్యే పరిస్థితి, చదువు మానేసే పరిస్థితి, పబ్లిక్ పరీక్షలు అయిపోయాకా ఏ రంగానికి సంబంధించిన చదువు చదవాలో తెలియని పరిస్థితీ, చదువు పూర్తయిందనిపించాకా ఎలా స్థిరపడాలో తెలియని పరిస్థితీ వంటివి ఏదో ఒక సందర్భంలో ఏర్పడతాయని తెలిపారు. వారిని ఈ సంధిగ్ధం నుంచి బయట పడేయడానికి పాఠశాల యాజమాన్యం నుంచీ కళాశాల యాజమాన్యం వరకూ ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. విద్యార్థుల భవిష్యత్ కోసం ఆరంభం నుంచీ కెరీర్ గైడెన్స్ ఇవ్వడం ఒక్కటే ఆత్మహత్యలను అరికట్టే మార్గంగా వైద్యనిపుణులు ధృవీకరించారు..

**భుజం తట్టే భరోసా అవసరం:** తాజాగా పదవ తరగతి ఫలితాలు విడుదలైన సందర్భంగా అధిక శాతం మంది విద్యార్థులు తాము సాధించిన ర్యాంకుల వల్ల సంబరాలు జరుపుకుంటున్న నేపథ్యంలో, పరీక్షలో ఉత్తీర్ణత సాధించని విద్యార్థులలో పలువురు దానిని పరువు సమస్యగా భావించి ఆత్మహత్యకు పాల్పడే అవకాశం ఉంది. ఇటీవలె ఇంటర్ ఫలితాలు విడుదలవ్వగా ఫెయిలయిన ఆరుగురు విద్యార్థులు ఆత్మహత్య చేసుకోగా, ఫెయిలవుతాననే అనుమానంతో రిజల్టు చూసుకోకుండానే ఒక విద్యార్థిని బలవన్మరణానికి పాల్పడింది. సిద్ధిపేట జిల్లాకు చెందిన శ్రీజ అనే మొదటి సంవత్సరం ఒకేషనల్ విద్యార్థిని, తాను పరీక్షలో ఉత్తీర్ణత సాధించకపోతే అందరిలోనూ పడే అవమానాన్ని తలచుకుని పురుగుల మందు సేవించిది. హుటాహుటీన కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. కాగా పరీక్షా ఫలితాల్లో ఆమె ఉత్తీర్ణత సాధించినట్లు వెల్లడవ్వడం కొసమెరుపు. క్షణికావేశంలో, అనవసరపు అనుమానాలతో పరీక్షా ఫలితాలు చూడకుండా ఆమె తీసుకున్న తప్పుడు నిర్ణయానికి ఆమె కుటుంబ సభ్యులకు మాయని గాయంగా మారింది. సాంకేతిక లోపమో, లేదా తాము సరిగ్గా పరీక్ష రాయకపోవడమో., కారణమేదైనా పరీ క్షని పరువు సమస్యగా తీసుకున్న విద్యార్థి తాను తెలివైన వాడైనా సరే ఆత్మహత్య కొరకు ఆలోచన చేస్తున్నారు.

**పబ్‌లో కత్తిపోట్లు**

గచ్చిబౌలీలో దారుణ ఘటన.
ముగ్గురికి గాయాలు. ఒకరి పరిస్థితి విషమం
నిందితుడు అరెస్ట్

3లో

## కెటిఆర్ చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలి

**సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి డిమాండ్**

సైఫాబాద్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త: బిఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపి, కాంగ్రెస్ పార్టీలు కేంద్రంలో అధికారంలోకి వస్తే హైదరాబాద్ నగరాన్ని కేంద్ర పాలిత ప్రాంతంగా చేస్తాయని వ్యాఖ్యలు చేయడాన్ని సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి పార్టీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి పార్టీ జాతీయ అధ్యక్షుడు గొంటి కుమార్‌చౌదరియాదవ్ మాట్లాడుతూ కెటిఆర్ తక్షణమే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి తెలంగాణ రాష్ట్రానికి చేసింది ఏమిలేదని, పలు రాష్ట్రాలలో ఉన్న కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు, కార్పోరేట్ సంస్థలకు ధారాదత్తం చేస్తున్నాయని, చివరకు రైల్వేను కూడా ప్రైవేటు రంగంలోకి తీసుకువచ్చిందని ఆయన ధ్వజమెత్తారు. ఆదే విధంగా దేశ వ్యాప్తంగా 7 దశాబ్దాలకుపైగా కొనసాగుతున్న ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ రిజర్వేషన్‌లను ఎత్తివేసి ఆర్ఎస్ఎస్ ఏజెండాను అమలు చేసేందుకు బిజెపి కుట్రలు పన్నుతున్నదని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బ్రహ్మయ్య, చిట్టిబాబు, లక్ష్మి, శంకర్ ఐలయ్య, సత్యనారాయణ, కుమారి తదితరులు పాల్గొన్నారు.

## సేవ్ ఇండియా కోసం ఇండియా కూటమికి మద్దతు

సైఫాబాద్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త: సేవ్ ఇండియా-సేవ్ డెమోక్రసీ అనే నినాదంతో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ ఫ్రంట్ పిలుపు నిచ్చింది. లేని పక్షంలో దేశ భవిష్యత్తు గాఢాంధకారం అవుతుందని, ప్రజలకు సమానత్వం ఉండదని ఫ్రంట్ ప్రతినిధులు ఆరోపించారు. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫ్రంట్ ఛైర్మన్ సనాఉల్లాఖాన్, వివిధ సంఘాల ప్రతినిధులు సలీం ఆలీ, ఎస్.ఎస్.తన్వీర్, హైముద్దీన్ షకీల్, సలీంభాషా , వెంకటదాస్ తదితరులు మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన పదేళ్ళ కాలంలో దేశంలో ప్రజాస్వామ్యం కరువైందని, మైనార్టీలకు నిధులు విడుదల చేయడం లేదని, రాజ్యాంగం అమలు జరగడం లేదని ఆరోపించారు. ఈ పరిస్థితుల్లో ఇండియా కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని వారు పిలుపునిచ్చారు. దేశంలో అత్యధిక జనాభ కలిగిన ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలు ఇండియా కూటమిని గెలిపిస్తే దేశంలో ప్రజాస్వామ్యం అమలు కొనసాగుతుందని, అందుకే కూటమికి మద్దతు ఇస్తున్నామని వారు స్పష్టం చేశారు.

## ఘనంగా నాగదేవత అమ్మవారి అష్టమ వార్షికోత్సవం



వివేకానందనగర్ కాలనీ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త 30, ప్రభాతవార్త : వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని చైతన్య నగర్, సుమిత్రనగర్‌లో గల శ్రీశ్రీశ్రీ నాగదేవత అమ్మవారి వార్షికోత్స వం కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ మాధ వరం రంగారావుతో కలిసి శేరిలింగంపల్లి శాసనస భ్యులు అరికెపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో వివేకానందనగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవరెడ్డి, గొట్టిముక్కల పెద్ద భాస్కర్‌రావు, నాయినేనీ చంద్రకాంత్‌రావు, అల్లం మహేష్, ఆలయ కమిటీ సభ్యులు నర్సయ్య, బాలరాజు, నర్సిం హాచారి, కృష్ణంరాజు, యాదగిరి, వేణు, సత్యనారాయణ, ఉమాపతి, అనిల్‌కుమార్, మల్లేష్, నవీన్ చారి, బాలకృష్ణ, అనిల్ కుమార్, రమేష్, శ్యామ్, లక్ష్మణ్, నరేందర్, ప్రభు, శ్రీహరి పాల్గొన్నారు.

## పదవీ విరమణ చేసిన ఉద్యోగులను స్ఫూర్తిగా తీసుకోవాలి



పదవీ విరమణ చేస్తున్న కండక్టర్ సామెల్‌ను సన్మానిస్తున్న డిఎం శ్రీధర్

**రాణిగంజ్ డిపో మేనేజర్ శ్రీధర్**

కంటోన్మెంట్, ఏప్రిల్ 30 ప్రభాత వార్త: ఆర్టీసి సంస్థలో 30 సంవ త్సరాల నుంచి క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల సేవలను స్ఫూర్తిగా తీసుకొని తోటి ఉద్యోగులు సంస్థ మనుగడ కోసం పాటుపడాలని రాణిగంజ్ డిపో మేనే జర్ శ్రీధర్ తెలిపారు. మంగళ వారం రాణిగంజ్ డిపోలో పదవీ విరమణ చేసిన ఏడిసీలు నారాయణ, ఖలీల్,కండక్టర్లు జి.సామెల్, ఇమ్మా నియల్, మెకానిక్ రాంమోహన్ లు పదవీ విరమణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎఫ్.జ్ఞానేశ్వర్, అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్ శ్వేతలతో పాటు తోటి ఉద్యోగులు పదవీ విరమణ చేసిన ఉద్యోగుల ను పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

**కంటోన్మెంట్ డిపోలో..** కంటోన్మెంట్‌లో డిపోలో ఆర్టీసి ఉద్యోగులుగా పనిచేసిన ఉద్యోగులను మంగళవారం డిపో మనేజర్ ఎల్.రాంమోహనన్ ఘనంగా సత్కరించారుక. పదవీ విరమణ చేసిన కండక్టర్లు శివనారాయణ, హమీద్, శ్రీనివాస్, మెకానిక్ డేవిడ్, హెల్పర్ కనకరాజులు మంగళ వారం పదవీ విరమణ చేశారు.

## ఓటుకు నోటుతో పార్టీలు అందలమెక్కుతున్నాయి

**ఆల్‌ఇండియా బ్యాక్‌వర్డ్‌క్లాస్ సునామీ పార్టీ అధ్యక్షులు సిహెచ్ భూపాల్‌గౌడ్**

హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త: నోటుతో ఓట్లను కొని అన్ని రాజకీయపార్టీలు అందలమెక్కుతున్నాయని ఆల్‌ఇండియా బ్యాక్‌వర్డ్‌క్లాస్ సునామీ పార్టీ అధ్యక్షులు సిహెచ్ భూపాల్‌గౌడ్ ఆరోపించారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 75 సంవత్సరాలుగా దేశంలో ఇలాంటి పరిస్థితి నెలకొందని, విచ్చవిడిగా డబ్బులు ఖర్చుపెట్టి అధికారంలోకి వస్తున్నారన్నారు. ఏప్రభుత్వంలో కూడా ప్రజల సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించలేకపోయిందన్నారు. దేశాన్ని అత్యధిక సమయం పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యమని ,బిసిలను అసలు పెట్టించుకోలేదన్నారు. దేశంలో ఆపార్టీ ఎంత మందికి బిసి ముఖ్యమంత్రి పదవులు ఇచ్చిందో చెప్పాలన్నారు. అగ్రకులాలంటే కాంగ్రెస్‌పార్టీకి మక్కువని ,బిసిలను దగ్గరకు కూడా రానివ్వదన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలోనూ ఇదే పరిస్థితులు నెలకొన్నాయని ,కాంగ్రెస్‌కు ఎందుకు ఓటువేయాలో బిసిలు ఆలోచించుకోవాలన్నారు. 52శాతానికి పైగా ఉన్న బిసిలను విస్మరించిన ఆపార్టీని ఈఎన్నికల్లో ఓడగొట్టాలన్నారు. ఈఎన్నికల్లో తాను సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేస్తున్నానని బిసిలందరూ ఆదరించాలని కోరారు.



మట్‌పోర్ట్‌లో డప్పులతో ప్రచారం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నేతలు

## మాదిగలంతా బిజెపి వైపే

**ఇటుక శ్రీ కిషన్ మాదిగ**

కంటోన్మెంట్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో మాదిగలంతా బిజెపివైపే మొగ్గుచూపుతున్నారని కంటోన్మెంట్ ఎమ్మార్పీఎస్ ఇన్‌ఛార్జి ఇటుక శ్రీ కిషన్ మాదిగ తెలిపారు. మంగళవారం కంటోన్మెంట్ 3వ వార్డులోని అంబేద్కర్ నగర్, అన్నా నగర్, ఉత్తరయ్య బస్తీ, పరిసర ప్రాంతాల్లో డప్పులతో ప్రచారం నిర్వహిస్తూ బిజెపి అభ్యర్థులు ఈటెల రాజేందర్, అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ వంశా తిలక్‌లను గెలిపించేందుకు కమలం గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నేతలు అజిత్ కళ్యాణ్, రొట్టెల సునీల్ మాదిగ పాల్గొన్నారు.

## డిఫెన్స్ అకౌంట్స్ డిపార్ట్‌మెంట్ సీనియర్ ఆడిటర్ పదవీ విరమణ




పదవీ విరమణ మహోత్సవంలో స్వామి దంపతులు

అల్వాల్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త: డిఫెన్స్ అకౌంట్స్ డిపార్ట్‌మెంట్(డిఎడి) సీనియర్ ఆడిటర్ దిడ్ల స్వామి మంగళవారం పదవీ విరమణ చేశారు. సికింద్రాబాద్ విభాగంలో జరిగిన పదవీ విరమణ మహోత్సవంలో సీనియర్ అధికారులు, సిబ్బంది దిడ్ల స్వామిని ఘనంగా సన్మానించడం జరిగింది. 33 సంవత్సరాలు పాటు డిఫెన్స్ అకౌంట్స్ విభాగంలో ఆయన బాధ్యతలు నిర్వర్తించారు. స్వామి చేసిన సేవలకు గాను అనేక అవార్డులు పొందారు. పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ అడిటర్‌లు రాజిరెడ్డి, ధనలక్ష్మి, వెంకటరావు, వెంకట రమణలు స్వామి సేవలను కొనియాడారు. కార్పొరేటర్‌లు జితేందర్‌నాథ్, ప్రేమ్‌కుమార్ అభినందించారు.

## బీఎంఈయూకు మూకుమ్మడి రాజీనామాలు



ఉపాధ్యక్షులు అమరేశ్వర్

హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త: భాగ్యనగర్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్‌కు నేతలు మూకుమ్మడిగా రాజీనామాలు చేశారు. ఈమేరకు ఉపాధ్యక్షులు అమరేశ్వర్, వర్కింగ్ ప్రెసిడెంట్ నందకిషోర్ ఒక ప్రకటన విడుదల చేస్తూ గ్రేటర్ హైదరాబాద్‌లోని కోటిన్నర మందికి సేవలందించే జీహెచ్‌ఎంసీలోని ఉద్యోగ కార్మిక సంఘాల ఉనికి రోజు రోజుకూ ప్రశ్నార్ధకంగా మారుతోం దని ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని సంవత్సరాల వరకు గుర్తింపు పొందిన యూనియన్‌గా కొనసాగిన భాగ్యనగర్ మున్సిపల్ ఎంప్లాంయాస్ యూనియన్ నేడు తన ఉనికిని కోల్పోతోందని, దీనికి కారణం యూనియన్ నేత శంకర్ వ్యవహారశైలేనని ఆరోపించారు. ఆయన వ్యవహారశైలి నచ్చకనే యూనియన్ నుండి ప్రధాన కీలక నేతలైన తాము మరియు ఇతర నేతలు శ్రీనివాస్, దిలీప్‌కుమార్, నర్సింగ్‌రావు తదితరులు బయటకు రావటం జరిగిందని, రాజీనామా పత్రాన్ని కూడా యూనియన్ అధ్యక్షునికి ఇవ్వటం జరిగిందని తెలిపారు.

## బాధ్యతకు మారుపేరుగా ప్రజలకు జవాబుదారీతనం

**జిహెచ్ఎంసి ఎస్ఇ చిన్నారెడ్డి**



ఇంజనీరింగ్ హెచ్‌డి(డిఇ) బద్రేశ్వర్ పదవీ విరమణ సందర్భంగా కుత్బుల్లాపూర్ సర్కిల్ సమావేశ మందిరంలో పాల్గొన్న కూకట్‌పల్లి ఎస్ఇ చిన్నారెడ్డి, ఇ.ఇ.లు కృష్ణచైతన్య, కిష్టప్ప, గోవర్ధన్‌గౌడ్

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త: ప్రభుత్వ ఉద్యోగమంటేనే బాధ్యతతో కూడిన జవాబుదారీతనమని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ ఎస్ఇ చిన్నారెడ్డి అన్నారు. గాజులరామారం సర్కిల్ ఇంజనీరింగ్ విభాగంలో హెచ్‌డిగా పనిచేసిన కె.బద్రేశ్వర్ రావు పదవీ విరమణ సందర్భంగా గాజులరామారం సర్కిల్ సమావేశపు హాలులో నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా కుత్బుల్లాపూర్ ఎక్జిక్యూటీవ్ ఇంజనీర్ కృష్ణచైతన్య, గాజులరామారం ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ కిష్టప్ప, మూసాపేట్ ఇ.ఇ. గోవర్ధన్‌గౌడ్‌లతోఆటు డి.ఇ.లు రూపాదేవి, పాపమ్మ, ఎ.ఇ.లు మల్లారెడ్డి, కళ్యాణ్, సంపత్, తిరుపతి, దీపిక, సురేందర్‌నాయక్, సురజ్, దాసరి వెంకటేష్, పాల్గొన్నారు. ఈసందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ పదవీ విరమణ వయస్సు గతంలో 58ఉండగా గత ప్రభుత్వం దానికి 61కి మార్చి మరోమూడేళ్ళు పెంచడం ద్వారా ప్రతి ఉద్యోగికి ఉపయోగపడిందన్నారు. పదవీ విరమణ చేసిన (హెచ్‌డి) బద్రేశ్వర్ మాట్లాడుతూ గత 40 ఏళ్లుగా అందరికీ సమాన ప్రాధాన్యత నిస్తూ ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకునట్లు తెలిపారు. 1984నుండి 2024వరకు ఉద్యోగ బాధ్యతలతో తనకు సహకరించిన ప్రతిఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఈసందర్భం గా గాజుల రామారం, కుత్బుల్లాపూర్ సర్కిల్ కాంట్రాక్టర్స్ అసోసి యేషన్ అధ్యక్షులు వేముల సురేశ్, అసోసియేషన్ ప్రతినిధులు గణేష్, సాయిబాబా, ఇ.వెంకటేశ్, శ్రావణ్, అశోక్, దేవరాజ్, గిరిబాబు పాల్గొన్నారు.

## క్రీడలలో గెలుపు ఓటమిలను సమానంగా స్వీకరించాలి: కె.ఎం.గౌరీష్




చింతల్ పల్లవి ఇంటర్‌నేషన్ స్కూల్‌లో రన్నర్లుగా నిలిచిన విద్యార్థులకు మెమెంటోలు అందజేస్తున్న పాఠశాల ఛైర్మెన్ కె.ఎం.గౌరీష్ , పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : ప్రపంచంలో ఏరంగంలో లోని స్ఫూర్తి కేవలం క్రీడలలోనే వుందని, గెలుపు ఓటమిలను సమానంగా స్వీకరించే శక్తి కేవలం క్రీడాకారులకే సాధ్యమని చింతల్ పల్లవి ఇంటర్‌నేషన్ స్కూల్ ఛైర్మెన్ కె.ఎం.గౌరీష్ అన్నారు. స్కూల్ స్పోర్ట్స్, కల్చరల్ ఆక్టివిటీస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో నిర్వహించిన క్రికెట్ పోటీలలో కెఎంజి క్రికెట్ టోర్నమెంట్ విద్యార్థులు రన్నర్లుగా నిలిచారు. ఈసందర్భంగా మంగళవారం పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన చేతుల మీదుగా రన్నర్లుగా నిలిచిన విద్యార్థులకు మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా కె.ఎం.గౌరీష్ మాట్లాడుతూ నిరంతరం లక్షసాధన దిశగా శ్రమిస్తూనే ఎలాంటి ఫలితాన్నయినా సమానంగా స్వీకరించేందుకు విద్యార్థులు సిద్ధపడాలన్నారు. బాల్యదశ నుండే క్రీడాస్ఫూర్తిని ప్రతి విద్యార్థికి ఇటు ఉపాధ్యాయులు, అటు తల్లిదండ్రులు ప్రత్యేకశ్రద్దలో అలవాటు చేస్తే వారు అన్ని రంగాలలో సమానంగా రాణించడంతో పాటు ఉత్తమ ప్రతిభ కనబరిచే అవకాశం వుంటుందన్నారు.

## మేడే సందర్భంగా వాడవాడలా ఎర్రజెండాలు ఎగురవేయండి

**ఏఐటీయూసీ కౌన్సిల్ సభ్యులు శ్రీనివాస్**




గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న పాలబిందెల శ్రీనివాస్

నిజాంపేట్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని నిజాంపేట్ వార్డు కార్యాలయం వద్ద 138వ ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా మంగళవారం ఏఐటియూసీ నిజాంపేట్ అధ్యక్షులు ఆశి యాదయ్య ఆధ్వర్యంలో వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐటియూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1886లో పని భద్రత, పనిగంటలు తగ్గింపు కొరకై పోరాటాలు చేసి అసువులు బాసిన చికాగో అమరవీరుల ఆశయ సాధన కొరకై పోరాడాలని పిలుపునిచ్చారు. కార్మిక చట్టాలు కార్మిక హక్కులు హరిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలు తిప్పికొట్టాలని విజ్ఞప్తి చేశారు. కనీస వేతనాలు పని భద్రత, ఇఎస్ఐ, పీఎఫ్, కార్మికులకు సమగ్ర చట్టం, మున్సిపల్ కార్పోరేషన్ కార్మికులకు 24వేల జీతం, ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గయ్య, జితయ్య, కృష్ణ, భాగ్యమ్మ, నర్సమ్మ, అమృత, యాదమ్మ, సత్తమ్మ, శంకర్, వెంకన్న, నాగయ్య పాల్గొన్నారు.



నగరంలో పర్యటించిన ఆస్ట్రేలియా క్రికెటర్ కమిన్స్



హేమంత్ (పాతచిత్రం)

## అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి

సంజీవరెడ్డి నగర్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త: ఎస్ఆర్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇన్‌స్పెక్టర్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం జడ్చర్ల గ్రామానికి చెందిన హేమంత్ (28), తండ్రి నారాయణ వృత్తి రీత్య వ్యాపారి, అదే గ్రామానికి చెందిన ఓ అమ్మాయితో గత కొద్ది రోజులుగా ప్రేమించుకుంటున్నారు. సోమ వారం నాడు హైదరాబాద్‌లో ఓ పంక్షన్‌కి ఇద్దరు హాజరై తరువాత ఎస్ఆర్ నగర్‌లో ఓయో హోటల్‌లో రూమ్ తీసుకొని రాత్రికి అక్కడే గడిపారు. గడిపిన సమయంలో హేమంత్ మద్యం సేవించి ఇరువురు బోజనం చేశారు. అనంతరం సుమారు రెండుగంటల ప్రాంతంలో హేమంత్ బాత్ రూమ్ వెళ్లి ఎంతసేపటికి రాకపోవడంతో ఆ అమ్మాయి బాత్‌రూమ్‌లోకి వెళ్లి చూడగా అపస్మారక స్థితిలో హేమంత్ ఉన్నాడు. వెంటనే అతని స్నేహితులకు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా వారు వచ్చి హేమంత్‌ను మంచంపై పడుకోబెట్టి అంబులెన్స్‌కు ఫోన్ చేయగా వారు వచ్చి పరీక్షించి హేమంత్ చనిపోయాడని నిర్ధారించారు. ఈ విషయం గురించి హేమంత్ తల్లి హేమలతకు తెలుపగా తన కుమారుడు ఎలా మరణించాడు అనే విషయంపై స్పష్టత కావాలని ఎస్ఆర్.నగర్ పోలీసులను ఆశ్రయించింది. ఈ మేరకు ఎస్ఆర్ నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

### న్యాయ విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

చిక్కడపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త: న్యాయ విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవడంతో పాటు ప్రతి అంశంపై పట్టు సాధించాలని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విద్యాసంస్థల కరస్పాండెంట్ జి.సరోజా వివేక్ అన్నారు. మంగళవారం బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ న్యాయ కళాశాల 5వైడీసీ, 3వైడీసీ విద్యార్థులకు విడ్కోల సభ జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన సరోజా వివేక్ మాట్లాడుతూ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ న్యాయ కళాశాల నుంచి ఎంతో మంది న్యాయమూర్తులుగా, న్యాయవాదులుగా తయారు చేసిన ఘనత కూడా ఉందన్నారు. న్యాయ విద్యార్థులు సమాజహితం కోసం పేదలకు న్యాయం అందించే విధంగా కృషి చేయాలన్నారు.

## కంటోన్మెంట్‌ను జిహెచ్‌ఎంసీలో విలీనం చేస్తేనే అభివృద్ధి : వికాస్ మంచ్




కాంగ్రెస్‌లో చేరిన పార్టీలో కంటోన్మెంట్ వికాస్ మంచ్ సంస్థ ప్రతినిధులు

కంటోన్మెంట్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త: కేంద్రప్రభుత్వ ఆధీనంలో ఉన్న కంటోన్మెంట్‌ను జిహెచ్‌ఎంసీలో విలీనం చేస్తేనే అభివృద్ధి జరుగుతుందని, అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సానుకూలంగా ఉన్నందుకు ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని వికాస్ మంచ్ సంస్థ అధ్యక్షులు గద్దం ఏబేలు, ప్రధాన కార్యదర్శి సంకి రవిందర్ బాబులు తెలిపారు. మంగళవారం వికాస్ మంచ్ ప్రతినిధులు కంటోన్మెంట్ కాంగ్రెస్ ఎన్నికల ఇన్‌ఛార్జి మారబోయిన రఘునాథ్ యాదవ్, కంటోన్మెంట్ అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి ఎన్.శ్రీగణేష్‌ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రఘునాథ్ యాదవ్ మాట్లాడుతూ మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతా రెడ్డి, అసెంబ్లీ అభ్యర్థి శ్రీగణేష్‌లను బారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తేనే అభివృద్ధితో పాటు రాష్ట్ర ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవచ్చ న్నారు. ఈ కార్యక్రమంలో వికాంస్ మంచ్ ప్రతినిధులు అంబాల శ్రీను, ప్రభుగుప్త, రామడుగు దామోదర్, గిరి, జి.వి.రమేశ్, జమీల్, కాంగ్రెస్ నాయకులు రంగ రవిందర్ గుప్త, శ్యామ్‌సనత్ రాజ్, అరుణ్ యాదవ్, కనుకుల యుగంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్‌లో బిసి బిల్లు ప్రవేశపెట్టాలి

**7న రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం**

**రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య ప్రకటన**

సైఫాబాద్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త: పార్లమెంట్‌లో బిసి బిల్లు ప్రవేశపెట్టి చట్ట సభలలో 50 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని, కులగణన చేసి బిసిలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిల రిజర్వేషన్‌లను 25 నుంచి 50 శాతంకు పెంచాలని డిమాండ్ చేస్తూ మే 7వ తేదీన రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం నిర్వహిస్తున్నామని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు గడిచిన మన దేశంలో ఇంకా పేద బిసి కులాలకు అన్ని రంగాలలో సమాన వాటా లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.దేశంలో ప్రపంచ బ్యాంక్ సర్వే ప్రకారం 49 శాతం జనాభ పేదరికం కింద జీవిస్తున్నాయని 29 మంది ప్రజలు నిరక్షరాస్యులుగా ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచంలో అన్ని దేశాలు శరవేగంతో అభివృద్ధి చెందుతున్నాయని, మన దేశంలో పేదరికం, నిరక్షరాస్యత అమాయకత్వంతో ప్రజలు నలిగిపోతున్నారని, కేంద్రంలో ఆనేక ప్రభుత్వాలు మారుతున్నప్పటికి బిసిలు వాటా బిసిలకు లభించడం లేదన్నారు. ఇది ప్రపంచంలో అత్యంత ప్రజాస్వామ్య దేశామని బిసిలు బిచ్చగాళ్ళు కాదని, వాటాదారులని, వీరి వాటా ఇవ్వకపోతే తిరుగుబాటు తప్పదని ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. భరత మాత ముద్దుబిడ్డలైతే సమన్యాయం పాటించాలని, బిసిలకు అన్యాయం చేస్తే సహించేది లేదన్నారు. ఇప్పటికైనబిజెపి బిసిలకు సమన్యాయం చేయాలని చట్టసభలలో బిసిలకు 50 శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తామని ప్రకటించాలని డిమాండ్ చేశారు.కేంద్రంలో బిసిలకు ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని, బిజెపిలో ఉన్న బిసి నాయకులు కేంద్రంపై వత్తిడి చేయాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు.

## దిద్దుబాటు చర్యలు చేపట్టిన ఒయూ అధికారులు

తార్నాక, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : ఒ.యూలో మంచినీటి కొరత, విద్యుత్ అంతరాయం నోటీసుపై ఓ.యూ అధికారులు దిద్దుబాటు చర్యలు చేపట్టారు. ఈ విషయంలో మాజీ సీఎం కేసీఆర్ స్పందించి, రాష్ట్రంలో నీరు,విద్యుత్ కొరత ఉందనేందుకు ఇదే సాక్ష్యం అని సోషల్ మీడియాలో పేర్కొనడంతో పాటు ఖమ్మం సభలో కూడా ఈ విషయాన్ని మాట్లాడిన సంగతి తెలిసిందే. దీంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు హాస్టళ్లు తెరిచే ఉంటాయని ప్రకటిస్తూ రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మినారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. కాని మెస్‌ల విషయంలో ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. సాధారణ విద్యా సంవత్సరం ప్రకార మే 1వ తేదీ నుంచి 31 వరకు వేసవి సెలవులను ముందుగానే నిర్ణయించామని పేర్కొన్నారు. వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు వేసవి సెలవులు ఉపయోగించుకుంటామని, హాస్టల్స్‌ను మూసి వేయకూడదంటూ ఇటీవల కొంత మంది విధ్యార్థుల బృందం నుంచి తమకు వినతులు వచ్చాయని రిజిస్ట్రార్ పేర్కొన్నారు. వారి విజ్ఞప్తి మేరకు వేసవి సెలవుల్లో కూడా హాస్టల్స్‌ను తెరిచి ఉంచుతున్నామని వెల్లడించారు. వేసవిలో క్యాంపస్‌లో ఉండాలను కునే విద్యార్థుల నిర్ణయం వారికి ఎంతో దోహదపడుతుందన్నారు.

**సీఎం రేవంత్ రెడ్డి సర్క్యూలేట్ చేసేది ముమ్మాటికి ఫేకే : ఒయూ విద్యార్థి నేతలు**

గతేడాది సెలవులు జారీ చేసిన సర్క్యూలర్ సీఎం రేవంత్ రెడ్డి సోషల్ మీడియాల్లో ఉంచింది ముమ్మాటికి ఫేకేనని కొందరు బీఆర్ఎస్ విద్యార్థినేతలు ఆరోపించారు. గతేడాది హాస్టళ్లలో ఉన్నప్పుడు జారీ చేసిన సర్క్యూలరే నిజమైందని, దానినే బహిర్గతం అయ్యిందన్నారు. అవసరమైతే సర్క్యూలర్ అసలైందా.. కాదా అనేదానికి అవసరమైన పరీక్షలు చేయాలని డిమాండ్ చేశారు. గతేడాది ఒ.యూ హాస్టల్స్ మే 12 నుంచి జూన్ 5వ తేది వరకు మెస్‌లను మాత్రమే మూసివేశారని వారు గుర్తు చేశారు. కరెంటు, నీళ్లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా హాస్టల్స్‌కు సరఫరా చేశారని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి నిజాన్ని అంగీకరించి కరెంటు, నీటిని అందించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని పేర్కొన్నారు.

## సాహిత్యంలో అనేక ప్రక్రియల్ని స్పృశించిన సాహితీవేత్త మహాకవి రామకృష్ణమాచార్య

**తెలంగాణ జనాభా లెక్కలశాఖ ఉపసంచాలకురాలు జి.వసుంధర**




విఎస్ఆర్.మూర్తికి నందూరి రామకృష్ణమాచార్య స్మారక సాహిత్య పురస్కారాన్ని ప్రదానం చేస్తున్న వసుంధర, గౌరీశంకర్, శ్రీధర్, లక్ష్మీమానస తదితర అతిథులు

రవీంద్రభారతి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : తెలుగు సాహిత్యరంగంలో అనేక ప్రక్రియలను స్పృశించిన గొప్ప సాహితీవేత్త మహాకవి డా. నందూరి రామకృష్ణమాచార్య అని తెలంగాణ రాష్ట్ర జనాభా లెక్కలశాఖ ఉప సంచాలకురాలు జి.వసుంధర అన్నారు. నందూరి రామకృష్ణమాచార్య సాహిత్యపీఠం, నవ్య సాహితీసమితి సంయుక్త ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషానిలయంలోని డా. రావిచెట్టు రంగారావు కళావేదికలో ప్రముఖ సాహితీవేత్త ఆచార్య టి.గౌరీశంకర్ సభాధ్యక్షతన జరిగిన మహాకవి డా. నందూరి రామకృష్ణమాచార్య 104వ జయంతి సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన జి.వసుంధర విశిష్ట అతిథులు మాడభూషి శ్రీధర్, కె.సాగరరావు, డా. ఆచార్య ఫణీంద్ర, ఎం.లక్ష్మీ మానస తదితరులతో కలిసి ప్రముఖ రచయిత, ఆధ్యాత్మిక ప్రవచనకర్త వి.ఎస్.ఆర్. మూర్తిని ఘనంగా సత్కరించి నందూరి రామకృష్ణమాచార్య స్మారక పురస్కారం ప్రదానం చేసి నందూరి స్ఫూర్తితో మన సాహితీ సంపదను భావితరాలకు అందించాలని కోరారు. సభకు ఎం.లక్ష్మీమానస స్వాగతం పలుకగా మధుమతి, సత్యవాణి, సుధామాల సభాసమన్వయం కావించారు. చివరిగా డా. రామకృష్ణమాచార్యపై కవి సమ్మేళనం నిర్వహించారు.

## ఎబిసిడి వర్గీకరణ పేరుతో మాదిగలకు మోసం

### తెలంగాణ మాదిగ సంఘాల మహాకూటమి ఆరోపణ




సమావేశంలో మాట్లాడుతున్న కిరణ్‌మాదిగ, నర్సింహ్మ మాదిగ తదితరులు

హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త: ఎబిసిడి వర్గీకరణ పేరుతో మందకృష్ణ మాదిగ మాదిగలను మోసం చేస్తున్నాడని తెలంగాణ మాదిగ సంఘాల మహాకమిటీ చైర్మన్ పోకల కిరణ్ కుమార్ మాదిగ, ప్రధాన కార్యదర్శి దేశపాక నర్సింహా మాదిగలు ఆరోపించారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎంపిఆర్‌పిఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు మాదిగ జాతికి పట్టిన చీడపురుగులుగా అభివర్ణించారు. వీరు జాతిని అడ్డంపెట్టుకుని ప్రతిఎలక్షన్లలో స్వంత లాభం పొందుతున్నారు తప్పితే జాతికి చేసిందేమీ లేదన్నారు. కావున మాదిగ జాతి వీరిని నమ్మదన్నారు. ఇటీవల మహాకూటమి తరపున సిఎం రేవంత్‌రెడ్డిని కలిసామని వర్గీకరణ కాంగ్రెస్ ప్రభుత్వమే చేస్తుందని తెలిపారన్నారు. అలాగే ఎంపి టికెట్ల కెటాయింపులో జరిగిన అన్యాయాన్ని వివరించగా సానుకూలంగా స్పందించారన్నారు. అలాగే రాజ్యసభ ,3ఎమ్మెల్సీలు మాదిగలకు ఇవ్వాలని సిఎంను కోరినట్లు తెలిపారు. ఈసమావేశంలో వైస్ చైర్మన్ గ్యార శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మల్లన్న, హెచ్‌ఆర్ మోహన్, శివరాం, పుంజర్ల సుధాకర్ మాదిగ, చైతన్య మాదిగ, లక్ష్మణ్ మాదిగ, జంగిలి నాగరాజు, భాగ్యలక్ష్మి, పూజా మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## బల్దియాకు 800కోట్లకు పైగా ఆదాయం

### జిహెచ్ఎంసి "ఎర్లీబర్డ్ స్కీం"కు ముగిసిన సమయం

హైదరాబాద్,ఏప్రిల్ 30,ప్రభాతవార్త: ముందస్తు పన్ను చెల్లింపు పథకం (ఎర్లీబర్డ్)కు సమయం ముగిసింది. దీంతో గత నెలరోజుల్లో బల్దియాకు 800లకోట్లకుపైగా ఆదాయం సమకూరింది. ఏప్రిల్ 1నుంచి ఏప్రిల్ 30వరకు ఆస్తిపన్ను చెల్లించెందుకు జిహెచ్ఎంసి అవకాశం కల్పించి ముందుస్తుగా చెల్లించిన వారికి 5శాతం రాయితీ ప్రకటించింది. ఆన్‌లైన్ ద్వారా రాత్రి 12గంటలవరకు చెల్లింపునకు అవకాశం ఇచ్చినందున బుధవారం నాటికి పూర్తిస్థాయి లెక్కలు వెలువడుతాయని జిహెచ్ఎంసి అధికారులు తెలిపారు. 2023-24 సంవత్సరానికి 785కోట్ల ఆదాయం రాగా ..2024-25 ఆర్థిక సంవత్సరంలో గత సంవత్సరం కంటే 15కోట్ల పైగా ఆదాయం వసూలైనట్లు తెలుస్తుంది.

## నాగమయ్యకుంటలో నేడు ఎంపి లక్ష్మణ్ పాదయాత్ర

చిక్కడపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త: బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం రాజ్యసభ సభ్యుడు, బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తారని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు సూర్యనారాయణ శర్మ, ఆర్.శేషసాయి వివరించారు. ఉదయం 8 గంటలకు నాగమయ్యకుంట నుంచి ప్రచారం ప్రారంభమవుతుందని, డివిజన్‌లోని దాదాపు అన్ని ప్రాంతాలలో ఇంటింటికి వెళ్లి ప్రచారాన్ని నిర్వహిస్తారని, బిజెపి, బిజెవైఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సికింద్రాబాద్ బిజెపి లోకసభ అభ్యర్థి జి.కిషన్‌రెడ్డికి భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని అన్నారు. ఆదివారం చిక్కడపల్లిలో విలేకరులతో మాట్లాడారు. 10 సంవత్సరాల మోదీ ప్రభుత్వ పథకాలను ప్రజలు ఆదరిస్తున్నారని అన్నారు. ఫసల్ బీమా యోజన కింద లబ్దిదారులకు అండగా కేంద్రం నిలిచిందన్నారు. కేంద్రం ద్వారా లబ్దిపొందుతున్న వారికి ప్రధానమంత్రి మోదీ పిలుపులో భాగంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలో అమలవుతున్న వీధి వ్యాపారులకు రుణాలు, కిసాన్ సమ్మాన్ నిధి, హౌజింగ్ స్కీం, రూరల్ స్కిల్ ట్రైనింగ్ పొందిన వారికి ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు.

## వరుసగా మూడు చోట్ల సైబర్ నేరాలు

హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త: ఆన్‌లైన్ ట్రేడింగ్, డ్రగ్స్ పార్శిల్, పార్ట్ టైమ్ ఉద్యోగాల కొనుగోలు పేరిట మూడు సైబర్ నేరాలు నగరంలోని వేరు వేరు ప్రాంతాల్లో తాజాగా వెలుగు చూశాయి. పార్ట్ టైమ్ ఉద్యోగం పేరిట ఇన్వెస్ట్‌మెంట్ చేయించి రూ.6 లక్షలు కాజేసిన ఘటనా, మీ పేరుతో వచ్చిన పార్శిల్‌లో డ్రగ్స్ వచ్చాయంటూ రూ.18 లక్షలు కాజేసిన ఘటనా బషీర్ భాగ్ ప్రాంతంలో జరుగగా, ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరుతో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ వద్ద రూ.11 లక్షలు కాజేసిన వైనం అమీన్ పురా ప్రాంతంలో జరిగింది. బషీర్‌బాగ్‌కు చెందిన ఒక వ్యాపారికి పార్ట్ టైమ్ ఉద్యోగాన్నిచ్చిన సైబర్ నేరస్థులు, తమ సంస్థలో పెట్టుబడి పెడితే అధిక లాభాలు వస్తాయని నమ్మించి నగదు దోచేశారు. స్థానిక ఏసీపీ శివమారుతి కథనం ప్రకారం, బాధితుని వద్ద సైబర్ నేరగాళ్ళు తొలుత రూ.10వేలు పెట్టించి, దానికి గానూ రూ.16,500 లాభం చూపించారు. అది విత్ డ్రా చేయడానికి సెక్యూరిటీ డిపాజిట్‌గా మరికొంత డబ్బు జమ చేయమన్నారు. దాని ద్వారా మరింత లాభాన్ని చూపించి ఆశ రేకెత్తించిన సైబర్ మోసగాళ్ళు, బాధితుడికి అనుమానం కలిగే వరకూ పెట్టుబడి పెట్టిస్తూనే వచ్చారు. అలా రూ.6,72,000 వరకూ అతడి నుంచి లాగేశారు.

### తొలుత డబ్బులిచ్చారు. తరువాత నెత్తిన చెంగు వేశారు

విడతల వారీగా పెట్టించే ఇన్వెస్ట్‌మెంట్ పద్ధతిలో అమీన్‌పురాకు చెందిన మరో వ్యక్తి వద్ద తొలుత డబ్బులు ఇచ్చినట్లే ఇచ్చి, అనంతరం రూ.11 లక్షలకు పైనే కాజేశారు సైబర్ దొంగలు. కేసు వివరాల్లోకి వెళ్తే, బందనకొమ్ము, అమీన్‌పురా పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఏషియన్ కాలనీకి చెందిన వ్యక్తికి ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఎర వేసిన సైబర్ నేరస్థులు, తొలుత విడతల వారీగా కొంత మొత్తంలో షేర్ల పెట్టుబడి పెట్టించారు. అందులో లాభం కనపడగా బాధితుడు తొలుత రూ.1,10,000 విత్‌డ్రా చేశాడు. లాభాలు వచ్చిన ఆనందంలో అతనిని ఉంచి, మరో విడతగా అతని చేత పెద్ద ఎత్తున రూ.11,84,000 పెట్టుబడి పెట్టించారు. అనంతరం బాధితుడికి సరిగ్గా స్పందించని మోసగాళ్ళు అతనిని బ్లాక్ చేయడంతో తాను మోసపోయినట్లు గ్రహించాడు. ఈ మేరకు కేసు నమోదు చేసిన అమీన్‌పురా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

### నార్కోటిక్ విభాగం పేరుతో బెదిరింపులు

విదేశాలకు డ్రగ్స్ పార్శిల్ చేస్తున్నారనే ఆరోపణతో మొదలుపెట్టి, నార్కోటిక్ విభాగం పేరుతో వీడియోకాల్ చేసిన సైబర్ నేరస్థులు నగరానికి చెందిన 51 ఏళ్ళ ప్రైవేట్ ఉద్యోగి బ్యాంకు ఖాతాలోని నగదు మొత్తాన్ని దోచేసిన ఘటన బషీర్‌బాగ్ ప్రాంతంలో జరిగింది. నగర సైబర్ క్రైమ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, బాధితుడు భయాందోళనకు గురి కావడం వల్లే అవతలి వారు పోలీసులు కారని తెలుసుకోలేక సైబర్ దొంగలకు నగదు పంపించి నష్టపోయినట్లు తెలిసింది. బషీర్‌బాగ్ కు చెందిన ప్రైవేట్ ఉద్యోగికి డీహెచ్‌ఎల్ ఇంటర్నేషనల్ కొరియర్ సర్వీస్ ముంబై పేరుతో వచ్చిన నకిలీ ఫోన్ కాల్‌లో అతడి పేరుతో షాంఘై నుంచి ఎండీఎంఏ డ్రగ్స్‌తో కూడిన పార్శిల్ వచ్చిందని చెప్పడంతో కంగారు పడ్డాడు. అనంతరం ఆ పార్శిల్‌లో పదిపాస్‌పోర్టులతో పాటూ, ఒక ల్యాప్‌టాప్, ఏటీయం కార్డులూ, నాలుగు కేజీల బట్టలు కూడా ఉన్నట్లు తెలిపారు. అందుకు గానూ ముంబై పోలీసుల నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికేట్‌ను తీసుకోవాలని సూచించారు. ఈ స్కామ్‌లో భాగంగా బాదితుడికి పోలీసు అధికారి ప్రొఫైల్ ఫోటోతో ఉన్న వాట్సప్ నెంబర్ నుండి చేసిన వీడియోకాల్‌లో తాము నార్కో టిక్ విభాగం నుంచి కాల్ చేస్తున్నామని సైబర్ నేరగాళ్ళు నమ్మించారు. బాధితుడి పేరున ఉన్న హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఖాతా నుండి మనీల్యాండరింగ్ జరగడంతో ఎఫ్ఐఆర్ నమోదు చేశామని, వెంటనే అరెస్ట్ చేస్తామని బెదిరించారు. దీంతో ఆందోళనకు గురైన బాధితుడు తనను ఈ కేసు నుంచి బయట పడేయాలంటే ఏం చేయాలని అడగడంతో, అతని బ్యాంక్ అకౌంట్‌లోని మొత్తం డబ్బును తమకు ట్రాన్స్‌ఫర్ చేయమనీ, వెరిఫై చేశాకా తిరిగి పంపించేస్తామని సైబర్ దొంగలు నమ్మబలికారు. దాంతో దిక్కుతోచక వారు చెప్పిన అకౌంట్లకు రూ.18.50 లక్షలను బదిలీ చేసిన బాధితుడు, వారు మోసం చేశారని ఆలస్యంగా గ్రహించాడు. ఈ మేరకు నగర సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి నిందితులను ట్రేస్ చేసే కోణంలో దర్యాప్తు చేసి, నేరస్థులకు డబ్బు చేరకుండా రికవరీ చర్యలు చేపట్టారు.



మహేశ్వర్‌తో బిసి ఉద్యోగ సంఘం నేతలు చంద్రశేఖర్‌గౌడ్, డి.రమా

## టెక్నికల్ ఆఫీసర్ టి.మహేశ్వర్ పదవీ విరమణ

హైదరాబాద్, ఏప్రిల్ 30,ప్రభాతవార్త: నీటిపారుదలశాఖలోని క్వాలిటీ కంట్రోల్ డివిజన్ నెం1 హైదరాబాద్‌లో టెక్నికల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న టి.మహేశ్వర్ మంగళవారం పదవీ విరమణ పొందారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈసందర్భంగా బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.చంద్రశేఖర్‌గౌడ్, బిసి మహిళా ఉద్యోగులసంఘం అధ్యక్షులు డి.రమా, క్వాలిటీటీ2 కంట్రోల్ సర్కిల్ ఆఫీసు డిడివో ప్రమీలతో పాటు పలువురు ఉద్యోగులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## వికసిత విద్యాకుసుమం వైష్ణవి

**మొదటి పేజీ తరువాయి..**

నాసారం ఎల్లేశ్, దీప దంపతుల కుమార్తె ఎన్.వి వైష్ణవి వెలిమెల లోని తెలంగాణ మోడల్ స్కూల్ నుంచి 10వ తరగతి పరీక్షలను వ్రాసింది. నేడు విడుదలైన పదవ తగతి పరీక్షా ఫలితాలల్లో 9.8 జీపీఏ సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచింది. తెలంగాణ మోడల్ స్కూల్‌లో 10వ తరగతి పరీక్షలు వ్రాసి టాపర్‌గా నిలిచిన చిన్నారి వైష్ణవిని పాఠశాల అధ్యాపక బృందంతో పాటు శేరిలింగంపల్లి జర్నలిస్టులు కూడా అభినందించారు. ఎస్ఎస్‌సీ పబ్లిక్ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బద్దం మల్లారెడ్డి,కృష్ణగౌడ్ తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. చిన్నారి వైష్ణవిని ఘనంగా సత్కరించారు. 9.8 జీపీఏ సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులను అందజేశారు.

## పబ్‌లో కత్తిపోట్లు



కత్తి దాడిలో గాయపడ్డ బాధితుడు

హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త: పబ్‌లో పని చేస్తున్న ఇద్దరి మధ్య చోటు చేసుకున్న ఘర్షణ, వారితో పని చేసేవారి ప్రాణాల మీదకు తెచ్చిన వైనం గచ్చిబౌలీలో చోటు చేసుకుంది. స్థానికుల సమాచారం ప్రకారం, గచ్చిబౌలీ దగ్గర రాయదుర్గం ప్రాంతంలో పబ్‌లో సర్వర్ కెప్టెన్‌గా పని చేస్తున్న కృతిక్(23), బౌన్సర్‌గా పని చేస్తున్న ఆరిఫ్‌ల మధ్య వాగ్వాదం మొదలైంది. అది కాస్తా చిలికి చిలికి గొడవగా మారడంతో కోపోద్రిక్తుడైన ఆరిఫ్, కృతిక్‌తో పాటూ, అతని అన్న మల్లికార్జున్(24), వారి స్నేహితుడు కళ్యాణ్‌పై విచక్షణారహితంగా కత్తితో దాడి చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడ్డ ముగ్గురినీ చికిత్స నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. బాధితుల్లో మల్లికార్జున్ పరిస్థితి విషమంగా మారింది. కళ్యాణ్, కృతిక్‌ల చేతులకూ, కాలికీ స్వల్పంగా గాయాలయ్యాయి. దాడికి పాల్పడ్డ ఆరిఫ్‌ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఐస్‌క్రీమ్ అడిగినందుకు దాడి చేశారు

ఘట్‌కేసర్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త: తమ పాప ఐస్‌క్రీమ్ అడిగిందని తన భర్త తీసుకురావడానికి క్రిష్ణామార్ట్‌కు వెళ్లగా అక్కడ సిబ్బంది గొడవ పడి దాడి చేశారని అరిగె సోనీ ఘట్‌కేసర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామరం మండలం నాగినేనిపల్లికి చెందిన అరిగె సోనీ ఆమె భర్త సాయికుమార్, కుమార్తె జెస్మికాతో కలిసి పోచారం మున్సిపల్ యంనంపేట్‌కు చెందిన కుశంగుల మనీల రవి ఇంట్లో జరిగిన ఎల్లమ్మ కళ్యాణం కార్యక్రమానికి వచ్చారు. అక్కడికి వచ్చి వెళ్తుండగా ఘట్‌కేసర్‌లో కుమార్తె జెస్మికా ఐస్‌క్రీమ్ కావాలని అడుగడంతో భర్త సాయికుమార్ సోమవారం రాత్రి 9 గంటలకు క్రిష్ణా మార్ట్‌కు వెళ్లి ఐస్‌క్రీమ్ కావాలని అడుగగా సిబ్బంది సమయం ముగిసిందని ఐస్‌క్రీమ్ ఇవ్వలేమని చెప్పడంతో వాగ్వివాదం జరిగి గొడవ పడ్డారు. క్రిష్ణామార్ట్ సిబ్బంది తన భర్త సాయికుమార్‌పై దాడి చేసి కొట్టారని సోని రాత్రి 11 గంటలకు ఘట్‌కేసర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు విచారణ జరిపి క్రిష్ణామార్ట్ సిబ్బంది జీషాంత్, అజిత్‌సింగ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఘట్‌కేసర్ సీఐ సైదులు తెలిపారు.

## పాతబస్తీ ప్రభుత్వ పాఠశాలలో ఎస్ఎస్‌సిలో 1258 మంది విద్యార్థులు ఉత్తీర్ణత

చార్మినార్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : పదివ తరగతి పరీక్షలలో పాతబస్తీలోని చార్మినార్,బహదూర్‌పుర,బండ్లగూడ జోన్ల పరిధి లోని ప్రభుత్వ హైస్కూళ్లకు చెందిన 1258 మంది విద్యార్దులు ఉత్తీర్ణులు అయ్యారు.ఈ మూడు జోన్లలో 1668 మంది విద్యార్దులు మార్చి నెలలో జరిగిన పదివ తరగతి పరీక్షలు రాయగా వారిలో 1258 విద్యార్దులు పాస్ అయ్యారు.చార్మినార్ జోన్ పరిధి లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 422 మంది విద్యార్దులు పదివ తరతగతి పరీక్షలకు హాజరు కాగా వారిలో 303 మంది విద్యార్దులు ఉత్తీర్ణులు అయ్యారని చార్మినార్ మండలం విద్యాశాఖాధికారి ఐ.నెహ్రూ బాబు తెలిపారు. బండ్లగూడ మండలంలో 14 ప్రభుత్వ హైస్కూళ్లకు చెందిన 535 మంది విద్యార్దులు పదివ తరగతి పరీక్షలకు హాజరు కాగా వారిలో 402 మంది విద్యార్దులు ఉత్తీర్ణులు అయ్యారని బండ్లగూడ మండలం విద్యాశాఖాధికారి విష్ణువర్ధన్ తెలియజేశారు.బహదూర్‌పుర జోన్‌లో 26 ప్రభుత్వ హైస్కూళ్లకు చెందిన 711 మంది విద్యార్దులు ఎస్ఎస్‌సి పరీక్షలకు హాజరు రాయగా వారిలో 553 మంది విద్యార్దులు ఉత్తీర్ణులు అయ్యారు.పాతబస్తీ అలీజాకోట్ల ప్రభుత్వ హైస్కూల్,దారుషిఫా అంధుల హైస్కూల్,దారుషిఫా ప్రభుత్వ హైస్కూల్,పెట్లాబుర్జు ప్రభుత్వ హైస్కూళ్లు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాయని బహదూర్‌పుర జోన్ విద్యాశాఖా ధికారి సత్యవతి వెల్లడించారు.బహదూర్‌పుర జోన్ పరిధిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 78 శాతం మంది విద్యార్దులు ఉత్తీర్ణులు ఆయ్యారని ఆమె తెలిపారు.

## రాజకీయాలు మనుషులను విడదీస్తాయి

**తెలుగు విశ్వవిద్యాలయం**
**పూర్వ వైస్‌చాన్స్‌లర్ ఆచార్య ఎస్వీ.సత్యనారాయణ**




డాక్టర్ శరత్‌జ్యోత్స్నరాణి రచనలను ఆవిష్కరిస్తున్న ఆచార్య ఎస్వీ. సత్యనారాయణ

చిక్కడపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త: రాజకీయాలు మనుషులను విడదీస్తాయని తెలుగువిశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్స్‌లర్ ఆచార్య ఎస్వీ.సత్యనారాయణ అన్నారు. మంగళవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాలలిత కళావేదికలో జ్యోత్స్నాకళాపీఠం ఆధ్వర్యంలో డాక్టర్ శరత్‌జ్యోత్స్నరాణి రచనల ఆవిష్కరణ క్రోధి నామ ఉగాది పురస్కారాలు ప్రదానోత్సవ సభ డాక్టర్ శరత్‌జ్యోత్స్నరాణి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఆచార్య సత్యనారాయణ పాల్గొని పురస్కారాలను ప్రదానం చేసి ప్రసంగించారు. పద్యకవిత్వంలో డాక్టర్ పోతుకూచి భట్టేశ్వరశర్మకు, వచనకవిత్వంలో జూపాక సుభద్రకు, సాంస్కృతిక రంగంలో వేలూరి రామకృష్ణ పురస్కారాలను అందుకున్నారు. జ్యోత్స్నరాణి భిన్నరంగాలలో ప్రతిభావంతులు అన్నారు. ఆమె సాహిత్యం ద్వారా వ్యక్తులను కలిపే ప్రయత్నం చేస్తారని అభినందించారు. పురస్కారగ్రహీతలు వారివారి రంగాల్లో రాణిస్తున్న వారిని పేర్కొన్నారు. శరత్‌జ్యోత్స్నరాణి మాట్లాడుతూ తన రచనలు సందేశంతో పాటు సామాజిక చైతన్యం కలిగించేందుకు మాత్రమే రచిస్తానన్నారు. సాహితీవేత్త సాధన నరసింహాచార్య, సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి డాక్టర్ గడప నిరూప, ఆచార్య సూర్య ధనంజయ తదితరులు జ్యోత్స్నరాణిలను అభినందించారు.

## పాతబస్తీ యాకుత్‌పుర నియోజకవర్గంలో ఎంఐఎం పాదయాత్ర



పాదయాత్రలో పాల్గొన్న హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఎంఐఎం అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీ

చార్మినార్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : ఎంఐఎం అధ్యక్షులు,హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఎంఐఎం అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీ మంగళవారం పాతబస్తీ యాకుత్‌పుర నియోజకవర్గం పరిధిలోని భవానీనగర్, తలాబ్‌కట్ట ప్రాంతాలలో పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఐఎం నిరంతరం ప్రజలు పక్షాన పోరాటం చేస్తున్నదని, ప్రజలు ఎంఐఎంను గెలిపించాలని కోరారు.పలువురు ఎంఐఎం నాయకులు,కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అన్నిదానాల్లో కన్న అన్నదానం గొప్పది : చొల్లేటి



మారేడ్‌పల్లి సుబ్రమణ్య స్వామి దేవాలయంలో అన్నదానం చేస్తున్న చొల్లేటి రమేశ్ తదితరులు

అడ్డగుట్ట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త: అన్నిదానాల్లో కన్న అన్నదానం గొప్పదని సుబ్రమణ్య స్వామి దేవాలయం ట్రస్ట్ బోర్డు మెంబర్ చొల్లేటి రమేశ్ తెలిపారు. మంగళవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని సుబ్రమణ్య స్వామి దేవాలయంలో ఓం నమో శివాయ గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని అయన ప్రారంభించారు. ప్రతి మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు నాగేందర్ యాదవ్, శ్రీకాంత్, కొడరపు క్రిష్ణలు పాల్గొన్నారు.

## బిఎస్ఎన్ఎల్‌కు విశేషంగా సేవలందించిన వ్యక్తి మల్లేష్

చిక్కడపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త: బిఎస్ఎన్ఎల్‌లో ఉద్యోగం నిర్వహిస్తూ సంస్థకు ఎంతో పేరును తీసుకురావడంతో పాటు అందులో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని కృషి చేసిన వ్యక్తి ఆ శాఖ ముషీరాబాద్ సర్కిల్ టెక్నీషియన్ కె.మల్లేష్ అని బిఎస్ఎన్ఎల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ విజయరాఘవన్ సాయి అన్నారు. 34 సంవత్సరాల పాటు బిఎస్ఎన్ ఎల్‌లో పనిచేస్తూ మంగళవారం పదవీ విరమణ పొందిన బిఎస్ఎన్ఎల్ ముషీరాబాద్ సర్కిల్ టెలిఫోన్ టెక్నీషియన్, బిఎస్ఎన్ఎల్ ఎస్సీ,ఎస్టీ సేవా అసిస్టెంట్ సర్కిల్ కార్యదర్శి కె.మల్లేష్ పదవీ రమణ సభ ఆర్టీసిక్రాస్‌రోడ్స్ సర్కిల్ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో బిఎస్ఎన్ఎల్ ఏజీఎం(అడ్మిన్) బాలకృష్ణ, ముషీరాబాద్ సర్కిల్ ఏజీఎం శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌డిఈ ఇ.రామకృష్ణ, సిఆర్ఓ ముషీరాబాద్ సర్కిల్ శివనాగ మల్లీశ్వరి, ఎంప్లాయిస్ యూనియన్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ జె.నర్సింగరావు, బిఎస్ఎన్ఎల్ విశ్రాంత అధికారి పల్లెర్ల రమేశ్, బిఎస్ఎన్ఎల్ ఎస్సీ,ఎస్టీ డిస్ట్రిక్ట్ పూర్వ కార్యదర్శి ఆదమ్ పాల్గొన్నారు.

## దివ్యాంగులకు అవకాశం కల్పించాలి

చిక్కడపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త: త్వరలో రాష్ట్రంలో ఖమ్మం, నల్లగొండ, వరంగల్ ఎమ్మెల్సీ స్థానానికి జరిగే ఉప ఎన్నికలో దివ్యాంగులకు అవకాశం కల్పించాలని డెవలప్‌మెంట్ సొసైటీ ఫర్ ది డీఫ్(డీఫ్) జాతీయ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్, కోకన్వీనర్ కాటమోని వెంకటేశ్‌గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం బాగ్‌లింగంపల్లిలోని సంస్థ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.




**PUBLIC NOTICE**

The General Public are hereby inform that my clients **1). Sri Jaggu Chandra Shekar** S/o. Late Jaggu Krishna Swamy, aged about 57 years, Occ: Business, R/o. H.No.1-46, Khanapur, Gandipet Mandal previously Rajendra Nagar Mandal, Ranga Reddy District and **2). Jaggu Ramesh** S/o. Late Jaggu Krishna Swamy, Aged about 43 years, Occ: Business, R/o. H.No.3-131, Narsingi Village, Gandipet Mandal, Ranga Reddy District are the legal heirs of Late Krishna Swamy S/o. Veeraiah and Late Jaggu Laxmamma W/o. Jaggu Krishna Swamy who died on 15.02.2010 and 15.05.2021 respectively and who died intestate living behind my clients as their legal heirs and they acquired their properties as their legal heirs. Any person/persons oranybody having any right, claiminterest or objection, disputemay contact the undersigned with all valid documentary proof/relevant papers in support of their claim within 7 days from the date of this publication. Failing which my clients will further proceed and thereafter No claims/ objections/disputes will be entertained. Be informed.

**M/s. RAJASHEKHAR REDDY JEJALA**
**ADVOCATE & ASSOCIATES**
Office at Plot No.5, Road No.2/1, Beside Suryodaya Colony Community Hall, Suryodaya Colony, L.B Nagar, Hyderabad-74
**Mobile Number:- 9642160320**



## ఎన్నికల వేళ మీర్‌పేట్ కార్పొరేషన్‌లో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు షాక్



విశ్వేశ్వరరెడ్డి సమక్షంలో బిజెపిలో చేరిన కాంగ్రెస్, బిఆర్ఎస్ కార్పొరేటర్లు

**సరూర్‌నగర్, ఏ ప్రిల్ 30 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన ఏడు మంది కార్పొరేటర్లు, ఒక కో-ఆప్షన్ సభ్యురాలు బిజెపిలో చేరారు. మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని బాలాపూర్ చౌరస్తాలో సిఎం రేవంత్‌రెడ్డి రోడ్ షోకు ఒక రోజు ముందు కార్పొరేటర్లు బిజెపిలో చేరడం కలకలం రేపింది. కార్పొరేషన్‌లో కాంగ్రెస్‌కు చెందిన 32వ డివిజన్ కార్పొరేటర్ వేముల నర్సింహ, 28వ డివిజన్ కార్పొరేటర్ జిల్లెల అరుణ ప్రభాకర్‌రెడ్డి, 36వ డివిజన్ కార్పొరేటర్ ఎడ్ల మల్లేష్ ముదిరాజ్, కో-ఆప్షన్ సభ్యురాలు వేముల ఎల్లమ్మ, బిఆర్ఎస్‌కు చెందిన 12వ డివిజన్ కార్పొరేటర్ ఇంద్రావత్ రవినాయక్, 31వ డివిజన్ కార్పొరేటర్ పాలమూరి విజయలక్ష్మి రాజు, 44వ డివిజన్ కార్పొరేటర్ ధరంకార్ జ్యోతి కిశోర్, 2వ డివిజన్ కార్పొరేటర్ కొంద్రు గౌరీ శంకర్‌లు తమ తమ పార్టీలకు రాజీనామా చేసి చేవెళ్ళ పార్లమెంట్ నియోజకవర్గం నుండి బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సమక్షంలో కమలం గూటికి చేరారు. మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు పెండ్యాల నర్సింహ, మహిళా మోర్చా అధ్యక్షురాలు రాత్లావత్ నీలా రవి నాయక్‌ల ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి అందెల శ్రీరాములు యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, సింగిల్ విండో మాజీ ఛైర్మన్ కౌలన్ శంకర్‌రెడ్డి తదితరుల సమక్షంలో పార్టీలో చేరిన వారికి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి కాషాయ కండువాలు వేసి అభినందించారు.

## 10వ తరగతి ఫలితాల్లో సత్యసాయి ప్రతిభ



ఉత్తమ విద్యార్థులను అభినందిస్తున్న ఛైర్మన్ గడ్డం సాయికిరణ్ తదితరులు

**ఉప్పల్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** పదో తరగతి ఫలితాల్లో రామంతాపూర్ వెంకట్‌రెడ్డినగర్‌లోని సత్యసాయి స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ మేరకు మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో స్కూల్ ఛైర్మన్ గడ్డం సాయికిరణ్, వెంకటసాయి మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన కె.అపూర్వ, ఎం.దీపిక, ఎ.కీర్తనలకు పదికి పది స్కోర్ సాధించినట్లు తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు మరింత మెరుగైన విద్యను అందించేందుకు తమ వంతు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పాఠశాలలో ఉపాధ్యాయుల పని తీరుతో విద్యార్థులు ఉన్నతులుగా రాణించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 10వ తరగతి ఫలితాల్లో మీర్‌పేట్ నారాయణ విద్యార్థులు విజయ దుందుభి



నారాయణ విద్యార్థులను సన్మానిస్తున్న దృశ్యం

**సరూర్‌నగర్, ఏ ప్రిల్ 30 ప్రభాతవార్త:** పదవ తరగతి ఫలితాల్లో మీర్‌పేట్ నారాయణ ఐఐటి ఒలంపియాడ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు విజయ దుందుభి మ్రోగించారు. ఫలితాల్లో ఈ పాఠశాలకు చెందిన జి.వర్షికరెడ్డి, జి.వర్తికరెడ్డి, ఇ.అద్వైత, కె.సాహితి, కె.శ్రీ సాయి శ్రేష్ఠ, కె.వైశాలి, జాహ్నవి, వి.దీక్షిత, సి.సిద్ధార్థ, ఎం.సుజయ్ ప్రణీత్‌రెడ్డి, వి.అభినవ్‌లు పదికి పది జిపిఎలు సాధించి టాపర్లుగా నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిజిఎం గోపాల్‌రెడ్డి, ఎజిఎం రవీంద్రబాబు, సిఓ మనోహర్, ప్రిన్సిపాల్ బాబ్జీ, ఎడి రాజేందర్, ఎఓ మాధవి, టెన్త్ ఇంఛార్జి రవి తదితరులు పదికి పది జిపిఎ సాధించిన విద్యార్థులకు పుష్పగుచ్ఛాలనిచ్చి అభినందించారు.

## 10వ తరగతి పరీక్షా ఫలితాలలో సత్తా చాటిన దిల్‌సుక్‌నగర్ భాష్యం



విద్యార్థులను అభినందిస్తున్న భాష్యం హైస్కూల్ ప్రిన్సిపల్ పల్లవి

**మలక్‌పేట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** 10వ తరగతి పరీక్షా ఫలితాలలో దిల్‌సుక్‌నగర్ భాష్యం హైస్కూల్ విద్యార్థులు సత్తాను చాటారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగినకార్యక్రమంలో ప్రిన్సిపల్ పల్లవి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్రాంచ్‌లో 139 మంది విద్యార్థులకు గాను 10 మంది 10 జిపిఎ, 10 మంది 9.8 జిపిఎ, 9 మంది, 9.7 జిపిఎ, 8 మంది, 9.5 జిపిఎ, సుమారు 60 మంది 9 జిపిఎ సాధించారని తెలిపారు. అత్యుత్తమ ఆధ్యాపక బృందంతో అధునాతన పద్ధతిలో పాఠ్యాంశాలను బోధిస్తున్నామని పేర్కొన్నారు.

## 10వ తరగతి ఫలితాలలో బ్రిలియంట్ విజయదుంధుభి : కసిరెడ్డి నారాయణరెడ్డి



విద్యార్థులను అభినందిస్తున్న ఛైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి

**మలక్‌పేట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** 10వ తరగతి ఫలితాలలో బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్ విద్యార్థులు విజయదుంధుభి మ్రోగించారని ఛైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. దిల్‌సుక్‌నగర్ బ్రిలియంట్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఛైర్మన్ పుష్పగుచ్ఛాలు అదజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలలో 98శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. తమ విద్యా సంస్థలో గత 38 సంవత్సరాలుగా విద్యనభ్యస్తూ ఎంతో మంది విద్యార్థులు ఉన్నత స్థాయిలో నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ప్రసాదరావు, ప్రధానోపాధ్యారాలు వేణి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన సద్గురు శ్రీత్యాగరాజ జయంతి ఉత్సవాలు




సంగీత కచేరి నిర్వహిస్తున్న దృశ్యం

**ఎల్‌బినగర్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** ఆర్.కె.పురం డివిజన్ అల్కాపురి పార్కులో ఈనెల 29వ తేదీ నుంచి మే 5వ తేదీ వరకు నిర్వహించే సద్గురు శ్రీత్యాగరాజస్వామి జయంతి ఉత్సవాలు మ్యూజిక్ ఫెస్టివల్ ఘనంగా ప్రారంభమైనట్లు భారతీయ కళా సమితి కార్యదర్శి కృష్ణ తాండవ తెలిపారు. 29వ తేదీ నుంచి ప్రతిరోజు సాయంత్రం ఐదు గంటల నుంచి జయంతి ఉత్సవాలు జరుగుతాయన్నారు. ఉత్సవాలలో భాగంగా సోమవారం మాజీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్‌మిశ్రా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అజయ్‌మిశ్రా మాట్లాడుతూ శాస్త్రీయ సంగీతం భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలకు నిదర్శనం అన్నారు. సంగీతం భారతదేశ గొప్పతనాన్ని గురించి తెలియజేస్తున్నాను. త్యాగరాజ స్వామి జయంతి ఉత్సవాలు ప్రత్యేక నిర్వహించడం పట్ల భారతీయ కళా సమితి నిర్వాహకుడు కృష్ణ తాండవను ఆయన అభినందించారు. ఉత్సవాలలో టీవీఎస్ శేషయ్య శా', ఎండి.లయక్ అహ్మద్, అమృత గోపాల్, ఆర్.దినకర్, కల్లూరి శ్రీనివాస్, వి.జనార్ధన్ నేతృత్వంలో సంగీత కచేరి కార్యక్రమాలు నిర్వహించగా సంగీత ప్రియులను ఆకట్టుకున్నాయి.

## కాంగ్రెస్ గూటికి చేరిన మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు



కొండల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న ముద్రబోయిన శ్రీనివాసరావు

**సైదాబాద్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** లింగోజిగూడ డివిజన్ మాజీ కార్పొరేటర్, బిఆర్ఎస్ నాయకులు ముద్రబోయిన శ్రీనివాసరావు కాంగ్రెస్ గూటికి చేరారు. శ్రీనివాసరావు ఇంటికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోదరుడు కొండల్‌రెడ్డి వచ్చి ఆయనను పార్టీలోకి ఆహ్వానించి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని శ్రీనివాసరావు మర్యాద పూర్వకంగా కలిసారు. కార్యక్రమంలో కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, లింగోజిగూడ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, ముద్దగోని రామ్మోహన్‌గౌడ్, అమరవాది లక్ష్మీనారాయణ, జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవస్థానం ఛైర్మన్ నల్ల రఘుమారెడ్డి, మాజీ కార్పొరేటర్ సామ రమణారెడ్డి, తులసి శ్రీనివాస్, శ్రీపాల్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, ప్రవీణ్, భాను, సురేష్, పవన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి ఫలితాలలో విద్యార్థుల ప్రతిభ



సిద్ధార్థ విద్యార్థులను అభినందిస్తున్న ఛైర్మన్ ఇంద్రారెడ్డి



ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందిస్తున్న శ్రీ ఆదిత్య ఛైర్మన్ సుధాకర్



విద్యార్థులను అభినందిస్తున్న లోటస్ ల్యాప్ ఛైర్మన్ శ్రీనివాసరావు



విద్యార్థులను అభినందిస్తున్న లయోలా అధ్యాపక బృందం

**వనస్థలిపురం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** వనస్థలిపురంలోని సిధార్థ విద్యా సంస్థల విద్యార్థులు 10వ తరగతి పరీక్ష ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు. 17 మంది విద్యార్థులు 10కి 10 జి.పి.ఏ. సాధించగా 14 మంది విద్యార్థులు 9.8.జీపీఏ సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సిద్ధార్థ విద్యాసంస్థల ఛైర్మన్ కె.ఇంద్రారెడ్డి, కరస్పాండెంట్ కె.నాగలక్ష్మిలు అభినందించారు. క్రమశిక్షణతో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడానికి తోడ్పడిన అధ్యాపక బృందానికి తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.

**ప్రతిభ చాటిన లోటస్ ల్యాప్ విద్యార్థులు...** వనస్థలిపురం, కమలానగర్, హయత్‌నగర్ బ్రాంచీలలో లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు 9 మంది జిపిఎ 10 సాధించి తమ సత్తా చాటారు. ఇ.అదితి, డి.జశ్వితారెడ్డి, ప్రణవి, సాయిహర్షిత, సృజన, జి.లాస్యారెడ్డి, గురాన్స్‌సింగ్, దీపక్‌రెడ్డి, అభిరామ్ 10 జిపిఎ, 82 శాతం 9 జిపిఎ సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్ మంజులారెడ్డిలు అభినందించారు.

**ఆదిత్య విద్యార్థుల విజయకేతనం...** వనస్థలిహిల్స్‌లోని శ్రీ ఆదిత్య ఐఐటి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు 10వ తరగతి ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించారు. ముగ్గురు విద్యార్థులు 10 జిపిఎ, 29 మంది 9.8 జిపిఎతో పాటు 58 మంది ఉత్తీర్ణులయ్యారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు సుగాత్ర, వర్గన్, వర్షిణిలను సంస్థల ఛైర్మన్ డాక్టర్ కె.ఎస్.వి.సుధాకర్, ప్రిన్సిపల్ సరిత, అధ్యాపక బృందం అభినందించారు.

**లయోలాలో 100 శాతం ఉత్తీర్ణత...** వనస్థలిపురం లయోలా విద్యా సంస్థల్లో 10వ తరగతి పరీక్షా ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణ సాధించారు. ముగ్గురు విద్యార్థులు 10 జిపిఎ సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల అధ్యాపక బృందం అభినందించారు.

## కాంగ్రెస్ పార్టీలోకి టిడిపి, బిఆర్ఎస్, బీజేపి నేతల వలసలు



టిడిపి,బిఆర్ఎస్, బీజేపీ నాయకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న భాస్కర్‌రెడ్డి

**ఎల్‌బినగర్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి అన్ని పార్టీల నాయకులు పెద్దఎత్తున కాంగ్రెస్ పార్టీలోకి వలసలు వస్తున్నారని టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. ఆర్కేపురం డివిజన్ బిఆర్ఎస్, బీజేపీ, టిడిపి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మంగళవారం భాస్కర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందని రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేది కూడా కాంగ్రెస్ పార్టీ అని గుర్తించి అన్ని పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి భారీగా వలసలు వస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరినవారిలో తెలుగుదేశం జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి.జాంగిర్, పొన్నాల తిరుమల్, మూగదాల వెంకటేష్‌గౌడ్, బిఆర్ఎస్ నాయకులు దుబ్బాక శేఖర్, కోస్గి శంకర్, అల్వాల రవికుమార్, ఎస్.కె.పాషా, డక్యార్‌నాయక్, పటేల్, షఫీ ముఖ్య నాయకులు ఉన్నట్లు భాస్కర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి, ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న గణేష్‌నేత, పిట్ట హరినాథ్‌రెడ్డి, నాయకులు రమేష్‌నేత, గట్ల రవీంద్ర, యాదయ్య, లింగస్వామిగౌడ్, పగడాల ఎల్లయ్య, శైలజరెడ్డి, సంతోష, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో సత్తా చాటిన సిల్వర్ డ్రాప్స్ విద్యార్థులు



విద్యార్థులను సన్మానించిన సిల్వర్ డ్రాప్స్ శ్రీనివాసరావు

**సరూర్‌నగర్, ఏ ప్రిల్ 30 ప్రభాతవార్త:** పదవ తరగతి ఫలితాల్లో జిల్లెలగూడ సిల్వర్ డ్రాప్స్ హై స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. పరీక్షల్లో ఈ పాఠశాల వంద శాతం ఫలితాలు సాధించింది. ఫలితాల్లో ఈ పాఠశాలకు చెందిన బి.గోపాలకృష్ణ, కె.హర్షిత, పదికి పది జిపిఎ పాయింట్లు సాధించారు. అదే విధంగా కె.సైదులు 9.8, యు.వాణి, బి.భూమిక, ఎన్.జశ్వంత్‌కుమార్, ఆర్.దీక్షిత్ వర్మ, జి.జ్యేష్టలు 9.7 పాయింట్లు సాధించారు. ఈ సందర్భంగా పాఠశ్యాల ఛైర్మన్ జె.శ్రీనివాసరావు ఉత్తమ విద్యార్థులకు పుష్పగుచ్ఛాలనిచ్చి అభినందులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును ఇవ్వడమే మా లక్ష్యం : కరస్పాండెంట్ రాజేశ్వర్



10 జీపీఏ పొందిన విజయ స్కూల్ విద్యార్థులు

**కుషాయిగూడ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్ది ఉజ్వల భవిష్యత్తును అందించడమే తమ లక్ష్యమని విజయ హై స్కూల్ కరస్పాండెంట్ కొప్పునూరు రాజేశ్వర్ కాప్రా సర్కిల్ పరిధిలోని విజయ స్కూల్ కాప్రాలో 10వ తరగతి విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచి విజయ ఢంకా మోగించారు. 4గురు విద్యార్థులు శ్రీ హర్షిత, మనోవికసిత, శ్రీనిత, బి.జగదీశ్వర్ జి.పి.ఎ పదికి పది పాయింట్లతో ఉత్తీర్ణులయ్యారు. నలుగురు జి.పి.ఎ 9.8, ముగ్గురు జి.పి.ఎ 9.7, ఐదుగురు జి.పి.ఎ 9.5 సాధించారు. 40 మంది జి.పి.ఎ 9.0నుండి 10 పాయింట్ల మధ్య ఉత్తీర్ణులయ్యారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు కరెస్పాండంట్ రాజేశ్వర్, డైరెక్టర్ కే.వీణ, ప్రిన్సిపాల్ దేవినేని వెంగబాబు , ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి, అధ్యాపక బృందం అభినందించారు.

## అద్భుత ఫలితాలు సాధించిన భాష్యం



విజయకేతనం ఎగరవేస్తున్న విద్యార్థులు

**ఎల్‌బినగర్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఆర్కేపురం భాష్యం స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. మంగళవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో తమ విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించారని భాష్యం హైదరాబాద్ సీఈవో చైతన్య, ఎల్బీనగర్ జోన్ జడ్‌ఈఓ అంకమ్మరావు, ప్రిన్సిపాల్ అప్పారావు తెలిపారు. విద్యార్థులు ఉత్తమ ప్రతిభ సాధించడంతో విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించారు. అధ్యాపకుల ఉత్తమ బోధన విద్యార్థుల క్రమశిక్షణ ద్వారానే మంచి ఫలితాలు సాధించగలిగామని వారు తెలిపారు. చదువుతోపాటు అన్ని అంశాలపట్ల తమ పాఠశాలలో బోధన జరుగుతుందని అందువల్లే విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించగలిగారని తెలిపారు.

## కాంగ్రెస్‌తోనే మాదిగ ఉప కులాల అభివృద్ధి

**ఉప్పల్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీతోనే మాదిగ ఉప కులాల అభివృద్ధి సాధ్యమవుతుందని తెలంగాణ మాదిగ ఉప కులాల ఫ్రంట్ సభ్యులు పేర్కొన్నారు. ఈ మేరకు ఉప్పల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చింతల రాజలింగం, ప్రధాన కార్యదర్శి జి.గణేష్, మెంబర్లు బి.యాదగిరి, యూత్ కాంగ్రెస్ నేతలు దేవి ప్రసాద్, శివ, యూత్ అధ్యక్షుడు బాలకృష్ణ, గ్రేటర్ ఇంచార్జీ బి.వి.రమణ, అంబర్‌పేట ఇంచార్జీ ఎం.మురళీ, బి.మంగేష్‌లు తదితరులు మాట్లాడుతూ మాదిగ ఉప కులాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, మల్కాజిగిరిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్‌రెడ్డికి పూర్తి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం దామోదర్ రాజనరసింహాలు ప్రత్యేక చొరవ తీసుకుని ఎస్సీలకు న్యాయం చేస్తున్నారని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ చేయకుండా బిజెపి కాలయాపన చేస్తుందని, దళితులను బిజెపి మోసం చేస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.

## ఉప్పల్ ధర్మపురి కాలనీలోని షిర్డీసాయి ఆలయంలో ఘనంగా సహస్ర ఘటాభిషేకం



పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ గీత తదితరులు

**ఉప్పల్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** ఉప్పల్ ధర్మపురికాలనీలోని శ్రీ షిర్డీ సాయి సేవా ట్రస్ట్ ఆలయం రజత్సోత్సవ వార్షిక బ్రహ్మోత్స వేడుకలు వైభవంగా సాగుతున్నాయి. ఆలయ కమిటి అధ్యక్షుడు ఎం.మధుకర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు బి.ప్రవేశ్‌కుమార్; పి.సురేందర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి పి.వేణుగోపాల్, కోశాధికారి పి.రామరావు, సంయుక్త కార్యదర్శి మాణిక్‌ప్రభు, రత్నవేలు. సభ్యులు మూర్తి, కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఉత్సవాల్లో భాగంగా మంగళవారం 1001 కలశాలతో సాయిబాబా వారికి సహస్ర ఘటాభిషేకం, సద్గురు సాయినాథ హోమం, రుద్రయుతన హోమం, అంజనేయ హోమం, సహస్ర ఘటాధికార హోమం, అంజనేయ హోమం, రామతారక మంత్ర హోమం, మధ్యాహ్నం మహ కుంభాభిషేకం, మంగళ నీరాజనాలు నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ షిర్డీ సాయిబాబా ఆలయం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తామన్నారు. ఆలయంలో రజతోత్సవ వేడుకలు వైభవంగా చేయడం అభినందనీయమన్నారు. అనంతరం సాయంత్రం 5 గంటలకు శ్రీ సుబ్రహ్మణ్యస్వామి కల్యాణం, సామూహిక భస్మార్చన, మహానివేదన, పండిత సత్కారం, యజమాన్య అశీర్వచనం, పల్లకీ సేవ, ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు, ఆలయ కమిటి నేతలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కు ఏనుగు తిరుమల్‌రెడ్డి గుడ్ బై

### తీగల, పారిజాత, చల్లా సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక



తిరుమల్‌రెడ్డికి కండువా వేస్తున్న మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి

**సరూర్‌నగర్, ఏ ప్రిల్ 30 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని అల్మాస్‌గూడకు చెందిన 5వ డివిజన్ బిఆర్ఎస్ కాంటెస్టెడ్ కార్పొరేటర్, పార్టీ నాయకుడు ఏనుగు తిరుమల్‌రెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. డివిజన్‌లోని వినాయక హిల్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన తన వర్గీయులతో కలిసి మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే, నగర మాజీ మేయర్ తీగల కృష్ణారెడ్డి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, కార్పొరేషన్ ఛైర మన్ చల్లా నర్సింహారెడ్డి, బడంగ్‌పేట్ కార్పొరేషన్ మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, అల్మాస్‌గూడ మాజీ పోలీస్ పటేల్, కాంగ్రెస్ నాయకుడు చప్పిడి సంతోష్‌రెడ్డిల సమక్షంలో హస్తం గూటికి చేరారు. ఈ సందర్భంగా తీగల కృష్ణారెడ్డి ఏనుగు తిరుమల్‌రెడ్డికి మూడు రంగుల కండువా వేసి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5వ డివిజన్ సమస్యల పరిష్కారానికి, ఇక్కడి ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్‌లో చేరినట్లు వెల్లడించారు.

## విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడానికి కృషి : ప్రిన్సిపల్ అంకితారెడ్డి



విద్యార్థులను అభినందిస్తున్న సెయింట్ డామ్నిక్స్ ఉపాధ్యాయులు

**మలక్‌పేట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** విద్యార్థులను భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామని ప్రిన్సిపల్ అంకితారెడ్డి పేర్కొన్నారు. 10వ తరగతి పరీక్షా ఫలితాలలో 100కు 100 శాతం ఉత్తీర్ణత సాధించామని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఉపాధ్యాయులతో కలిసి పుష్పగుచ్ఛాలను అందజేసి అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఖ్రముద్దీన్, దిరేన్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## 100 శాతం ఉత్తీర్ణత సాధించిన వరుణ్‌మోడల్ హైస్కూల్ విద్యార్థులు

**హయత్‌నగర్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** హయత్‌నగర్‌లోని వరుణ్‌మోడల్ హైస్కూల్‌లో పదవ తరగతి పరీక్షా ఫలితాలలో 100 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 43 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా... జి.హాసిని, టి.తేజస్విని, డి.సాహితి, పి.చరణ్‌తేజ్‌లు 10/10 జీపీఏ గ్రేడింగ్ సాధించారు. ఎన్.వైష్ణవి 9.8, టి.ధనుష్ 9.7 సాధించగా... 17 మంది విద్యార్థులు 9.0 జీపీఏ సాధించినట్లు ప్రిన్సిపల్ వెంకట్ తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ప్రిన్సిపల్ అభినందించారు.

## 10వ తరగతి పరీక్షా ఫలితాలలో శాంతినికేతన్ విద్యా సంస్థల ప్రభంజనం



10/10 జీపీఏ సాధించిన విద్యార్థులతో ఛైర్మన్ రాధాకృష్ణ, డైరెక్టర్లు

**హయత్‌నగర్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** పదవ తరగతి పరీక్షా ఫలితాలలో హయత్‌నగర్ మండలంలోని శాంతినికేతన్ విద్యాసంస్థల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారు. 2023-24 విద్యా సంవత్సరానికి 29 మంది విద్యార్థులు 10/10 జీపీఏ గ్రేడును సాధించారు. 26 మంది విద్యార్థులు 9.8 గ్రేడింగ్ సాధించినట్లు విద్యాసంస్థల ఛైర్మన్ జి.రాధాకృష్ణ తెలిపారు. పాఠశాల ఆవరణలో ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు ఆయన పుష్ప గుచ్ఛాన్ని అందించి అనందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రమశిక్షణ, నైతిక విలువలను బోధిస్తూ విద్యార్థులను ఉన్నత స్థానాలకు చేర్చడానికి క్షేత్రస్థాయిలో శాంతినికేతన్ విద్యాసంస్థల సిబ్బంది ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ యూనీస్, శేషారావు, జోనల్ ఇంఛార్జి సుధీర్, డీన్ ఫణిశ్రీ ప్రభంజన, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.